షైనింగ్ స్టార్ డైమెండ్సు
(రిజిష్టర్డు)
ధరలు:
పెద్దసైజు 100 స్టోనులకు రు. 23
2½. 3. 4 18
5. 6. 7 16
8. 9. 10 13
11. 50 11
ప్యాన్సీ నగలకు ప్రత్యేకముగా చేయబడినవి.
కె. అప్పయ్య మనవార్కు శెట్టి అండ్ కో,
షరాపు వ్యాపారం. తిరుచినాపల్లి.

ఆంధ్రపత్రిక.

డబుల్ ఎండెడ్ స్పానర్లు
(కెంపర్డు స్టీలు)
ఆలేపి క్లిప్పులు, రెంజి 5/16"నుండి 1"కు
(అమెరికన్ సైజులు)
చిల్లర ధర ఒకసెట్టు రూ 7-8-0.
వ్యాపార వివరములకు క్రిందివారికి వ్రాయగోరెదము.
సింప్సన్ అండ్ కో, లిమిటెడ్.,
203, మౌంటు రోడ్డు, మదరాసు.

The Andhra Patrika, Madras. } Regd. No. 1118. Vol 32. SATURDAY. 24th November, 1945. No. 196 వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

కలకత్తానగరంలో అశాంతి తగ్గలేదు

శుక్రవారంనాడు మరిరెండు కాల్పులు

రైళ్ళ అటకాయింపు

లక్షమంది ఊరేగింపు: 15 చావులు: 250 కి గాయాలు

సంపూర్ణమైన హర్తాళ్: స్థితిగతులు అస్తవ్యస్తమైనవి

కలకత్తా; నవంబరు 23: ఈస్టిండియన్ రైల్వే మెయిన్ లైను మీద హౌరా స్టేషనుకు పక్కనున్న లిల్లోవా జేలూరు స్టేషన్ల మధ్య అటూ యిటూ రైళ్లను ప్రజలు ఆపివేశారని తెలుస్తున్నది. హౌరా జిల్లా మేజిస్ట్రేటు ఆదోటుకు వెళ్లాడు.

ఈ ఉదయం దక్షిణ కలకత్తాలో పోలీసులు రెండుపోట్ల తిరిగి తుపాకులు పేల్చారు. 21 మందికి గాయాలైనవి. అందులో 18 మందిని ఆస్పత్రిలో జేర్చారు. వారిలో 10 మంది గాయాలు తీవ్రమైనవి. మిగిలినవారికి కట్టుకట్టి పంపేశారు.

బుధవారం నాడు గురువారం నాడు కలకత్తాలో జరిగిన తుపాకి కాల్పులవలన మొత్తం 15 మంది మరణించారు. సుమారు 230 మందికి గాయాలు తగిలినవి. మొన్నటి కాల్పుల్లో ఇద్దరు మరణించారు. 61 మంది గాయపడ్డారు.

నిన్నటి కాల్పుల్లో 13 గురు మరణించారు. గాయాలు తగిలి 130 ఆస్పత్రుల్లో జేరారు. సుమారు 40 మంది పోలీసువారికి గాయాలుతగిలినవి. ఒక సార్జెంటుకు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది.

విద్యార్థులు ముందునడవగా ఒకలక్షమంది కలకత్తా ప్రజలు ఆజాద్ హింద్ ఫౌజు విచారణసందర్భమున మొన్న బయల్దేరదీసినట్టి ఊరేగింపు ఆర్భాటము యీ రెండురోజులలోను ఆరు పోలీసు కాల్పులు జరిగి అనేకులను గాయపరచి 15 మందిని పొట్టన బెట్టుకున్న మీదట యీ సాయంత్రం విద్యార్థులు పట్టినపట్టు నెగ్గి మొదట్లో అనుకున్న విధంగా ఆ ఊరేగింపు ఎస్ప్లనేడు మీదుగాపోయి జల్ఖానీస్క్వేరు చుట్టూతా తిరిగారు – మొన్నటి కాల్పులలో మరణించిన బి. ఏ. విద్యార్థి రమేశుని శవానికి ఒక హిందువు, ఒక ముస్లిము, ఒక సిక్కు, ఒక ఖాన్సారు వాహకులుగా పెద్ద ఊరేగింపు కోరతోలా శ్మశానానికి పోయింది.

నగరమంతటా నేడు సంపూర్ణమైన హర్తాళముండి సీటిసప్లయి లేక, కుప్ప ఊడ్చేవాళ్లు రాక, ట్రాం, బస్సు, టాక్సీ, రిక్షా వగైరా వాహనసౌకర్యం నిలిచిపోయి, కొట్లు, దుకాణాలు, బజారులు మూతపడి, నగరం స్థితిఅంతా అస్తవ్యస్తమై పోయింది.

ఈ ఉదయం కలకత్తా దక్షిణాన హజారా, రుస్సాపోర్టు నడుంగా రెండు మిలిటరీ లారీలకు నిప్పు అంటించారు. ఈ ప్రాంతంలో ఎక్కడా ఎప్పుడో గాని కనబడని మిలిటరీ లారీలు తప్ప నవాజా యేమాత్రం లేదు. అలా చెదురుగా కనబడ్డ లారీలనే రెండింటిని పట్టుకొని నిప్పంటించారు. ఇక్కడా నగరంలో ఇతరత్రా హర్తాళనున్నది. అక్కడక్కడ చెదురుగా తెరిచిఉన్న కొట్లకు జట్లు జట్లుగా పోయి మూసివేయమని చెప్పారు.

దక్షిణ కలకత్తాలో యిప్పుడు మిలిటరీ లారీలు సాయుధమైన బందోబస్తు ముందు వరుసల పెట్టుకొని పోవలసి వస్తున్నది.

2 వ పేజీ చూడుడు

సిరియా లెబనాన్నుంచి మిత్రసైన్యోపసంహరణ

బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాల ఒడంబడిక

పారిస్, నవంబర్ 21: ఫ్రెంచి బ్రిటిషు రాజకీయ ప్రవీణులు ఉభయదేశాలకు చెందిన సైనికులను సిరియానుంచి ఏకసమయాన ఉపసంహరించు కోవలెనని పరస్పరము అంగీకరించుకొన్నట్లుగా ఇంగ్లండులో కొందరు విశ్వసిస్తున్నారు. ఈ విషయమింకా పైవారుకూడా చర్చించి అమోదించవలసి యున్నది. సూర్‌ను అంతర్జాతీయ మొనర్చవలెననియు, లైన్లాండును జర్మనీనుంచి పృథక్కరించ వలెననియు, ఫ్రాన్సుచేసిన ప్రతిపాదనలను రష్యాతో చర్చించడానికిగాను ఒక ఫ్రెంచి రాజ్యాంగకర్తను రష్యా బయలుదేరనున్నదని అనుకుంటున్నారు. (ఏ. పి. ఏ.)

ఇండో-చైనాలో పోరాటం

సైగాన్, నవంబర్ 22: ఫ్రెంచివారును బ్రిటిష్‌వారును నే డీ సంయుక్తప్రకటన కావించిరి:

నవంబరు 19 వ తారీఖురాత్రి ఫ్రెంచి వారి 6-వ పదాతిదళమునకు చెందిన సైనికులు "5షెలీ" అనే యుద్ధనౌకమీద నాట్రాంగ్ వద్ద దిగి, మరునాడు పట్టణము నాక్రమించుకొన్నారు. చోలన్‌కు దక్షిణాన ఫ్రెంచిబందీలను విడిపించుటకై యుద్ధచర్యలు కావించుచున్న భారతసైనికులను సాయుధ జాతీయవర్గములు తీవ్రముగా ప్రతిఘటించుచున్నవి.

బ్రిటిష్ ప్రభుత్వమునకు 'స్పెక్టేటర్ హెచ్చరిక'

లండన్, నవంబరు 23: 'భారతదేశంలో సంక్షోభము' అనే శీర్షికకింద స్పెక్టేటర్ ఇలా వ్రాసింది:

న్యూఢిల్లీనుంచీ లండన్‌నుంచీ వచ్చే ప్రకటనలకూ వార్తానాలకూ వేచి ఉండమనిన్నీ, స్వాతంత్ర్య సమస్య స్వశక్తితోనే పరిష్కరించుకుంటామనీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంటున్నాడు.

భారతదేశంలో బ్రిటిష్ అధికారం అంతరింపజేయవలెనంటే బలమే సాధనమో పాయమని నెహ్రూ అతని సహచరులును తలపోస్తున్నారు.

ఇట్టి తీవ్రపరిస్థితులలో భారతదేశంపట్ల బ్రిటిష్ ప్రభుత్వ మెలా వ్యవహరించనున్నదీ త్వరలోనే తెలియజేయడం అవసరం అవుతుంది.

పరిషియాలో రష్యన్ చర్యను గురించి ఈడెన్‌గారి విమర్శ

'మావ్యవహారాల్లో విదేశీయుల జోక్యంకూడదు'

ఇరాన్ ప్రధాని ఇబ్రహీం హకీమీ ప్రకటన

లండన్, నవంబరు 22: ఇరాన్ ఆంతరంగిక వ్యవహారాలలో మిత్రసాయుధ సైనికులు జోక్యం కలిగించుకోరాదని ఇరాన్ ప్రధాని ఇబ్రహీమ్‌హకీమీ మొన్న మంగళవారంనాడు జరిగిన పార్లమెంటు రహస్యసమావేశంలో అన్నట్లు తెలుస్తున్నది

ఇరాన్‌లో వచ్చిన తిరుగుబాటు విషయంలో తా నేమిచేయరలెనదీ అమెరికా ఇంకా నిర్ణయించుకోలేదని అమెరికా రాజ్యాంగకార్యదర్శి బైరన్స్ అన్నాడు.

తెహరాన్‌లో డెమోక్రాటిక్ పార్టీ నాయకులైన ఇస్కందీర్‌ఖాదీ, మాసం ఆరిఫ్ అరెస్టుచేయబడినారు. ప్రభుత్వ ప్రతికూల చర్యలు జరుప నుద్దేశించారని వీరిపై ఆరోపింపబడింది.

ఏ విధంగానైనాసరే శాంతి నెలకొల్పవలసిందని, ఇరాన్ దేశీయాంగ ఉపమంత్రి ఫెరిమానీ, సైనికవర్గాధిపతి జనరల్ అర్మా, పోలీసు ప్రధానాధికారి జరాల్ టాబ్రిజ్‌లోనిఅధికారులకుఆజ్ఞాపించారట

దేశంలోనుంచి విడిపోవాలనే వారు లేవతీసిన తిరుగుబాటును అణచేందుకు అనే విషయంతో డెమోక్రాటిక్ పార్టీలను అణచివేయడానికి ఇరాన్ ప్రభుత్వం సిద్ధపడిందనీ, అందుకనే పటాలాలను పంపడానికి ప్రయత్నించిందనీ రష్యన్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

ఇరాన్ పత్రికలు సోవియట్ యూనియన్‌కు ప్రతికూలంగా ఉండే వ్రాతలు ప్రకటిస్తున్నాయని కూడా ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇరాన్‌లో తిరుగుబాటు విషయమై ఇవ్వాళ కామన్స్‌లో ఈడెన్ ఇట్లా అన్నాడు: అజెర్‌బైజాన్ రాష్ట్రానికి పోవున్న ఇరాన్ పటాలాలను రష్యన్ సైనికాధికారులు అటకాయించడం 1942 లో జరిగిన ఆంగ్లో-సోవియట్ పర్షియన్ ఒప్పందానికి కుదురుగానీ, 1943 లో జరిగిన తెహరాన్ ప్రకటనకుగానీ అనుగుణం కాదనే నా అభిప్రాయం.

ఈ సందర్భంలో రష్యావైఖరి చాలా అనుమానాలు కలిగిస్తోంది. ఆ పటాలాలను ఆ రాష్ట్రానికి పోవ్యవం ద్వారాను ఆ రాష్ట్రంలోని పరిస్థితులను స్వయంగా చూసే అవకాశం ప్రపంచంలోని అన్ని దేశాల పత్రికలవారినీ రానివ్వడం ద్వారానూ రష్యన్లు ఈ అనుమానాలకు తావు లేకుండా చేయాలి.

తెహరాన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ప్రపంచంలో యెక్కడనైనాసరే బ్రిటిషువారి క్షేమలాభాలను కాపాడడమే బ్రిటిషు ప్రభుత్వం ఉద్దేశం అన్నాడు.

బ్రిటిషుసేనల ఉపసంహరణ ఒడంబడిక ప్రకారము జరుగుచున్నదనీ, ఉత్తర పరిషియాలో రష్యన్ సేన లుండుటవల్ల ఇదివరలో పరిషియన్ ప్రభుత్వము తన సేవలకు స్వేచ్ఛగా నమపలేక పోయినదనీ. ఇది వక చిక్కు తెచ్చిపెట్టిన దనీ. తిరుగుబాటు ప్రాంతానికి తమసేన పంపటానికి ఎట్టి ఆభ్యంతర ముండకూడదని పరిషియన్ ప్రభుత్వము కోరుచున్నట్లు తెలిపిరి.

'డచ్చివారు ప్రస్తుతవిధానం మార్చుకుంటేనే సంప్రతింపులు'

ఇండొనీషియా నాయకుల విస్పష్టప్రకటన

బటేవియా, నవంబరు 22: 'డచ్చి ప్రతినిధులతో మేము మాట్లాడము. డచ్చివారు మా గ్రామాలను తగలబెడుతున్నారు. ప్రజలను కాల్చివేస్తున్నారు. ఖూనీలు చేస్తున్నారు. వారు ఈ విధానాన్ని మార్చుకుంటేతప్ప మేము వారితో 'సంప్రతింపులు జరపము' అని ఇండొనీషియా నాయకులు ఇవ్వాళ స్పష్టముగా ప్రకటించారు.

బ్రిటిషువారితో సంప్రతింపులు జరపడానికి వారు తమ సంసిద్ధతను వెల్లడి చేశారు.

ఇండొనీషియా కొత్త ప్రధాని షరీర్ ఇవ్వాళ జెన్నింగ్‌ను కలుసుకుని తాము డచ్చివారిని కలుసుకో దలచలేదని చెప్పాడు.

జావా అంతటా జాతీయోద్యమం దావానలంలా వ్యాపిస్తోంది. విదేశపత్రికలు, వార్తాసంస్థలూ పరిస్థితి అంతకంతకు విషమిస్తున్నదనీ, పసిఫిక్ రాజ్యాల సమావేశం జరిపి, ఆసమావేశంలో ఇండొనీషియా సమస్యను చర్చించడమే ఇక చేయతగ్గదని అనీ వ్రాస్తున్నాయి.

బటేవియా, సురబాయా, సెమరాంగ్, బాండుంగ్ మొదలైన పెద్ద పట్నాలలోని డచ్చి, యూరేషియన్, చైనా, ఆంబొనియా ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బ్రతుకుతున్నారుట.

ఇవ్వాళ పోరాటానికి అంబరావా కేంద్రమైంది. పై సెమరాంగులోని బ్రిటిష్ టాంకులు అంబారాలోని భారతసేనలకు మద్దతు చేయడానికి పోతున్నాయి. భారతసేనలు అక్కడ 10 వేలమంది కాంతికిరుల్ని కాపాడుతున్నాయి. ఇండొనీషియన్లు కాంతికిరులున్న ప్రాంతంలో అగ్నివర్షం కురిపిస్తున్నారు. భారతసేనలు ప్రమాదావస్థలో ఉన్నాయి. అందుకనే ఈ టాంకులు పరుగిడుతున్నాయి.

మొత్తంమీద జావాలో రక్తపాతం ఆగేసూచన ఏమీ కనిపించడంలేదు.

సమత్రాలో కూడా జాతీయోద్యమ చ్ఛాయలు కనిపించాయి. పాడంగ్‌లో కాల్పులు జరిగాయి.

డాక్టర్ సోకర్నో, డాక్టర్ హట్టా ఇవ్వాళ బటేవియా తిరిగి వచ్చారు.

ఆగ్నేయ ఆసియాలోని మిత్రబలసేనల అధిపతి జనరల్ సర్ మైల్స్ డెంప్సీ ఇవ్వాళ బటేవియా చేరాడు.

సెంట్రల్ పార్లమెంటరీబోర్డు

4 వ తేదీనే సమావేశం

అల్హాబాద్, నవంబరు 22: పంజాబు ప్రభుత్వంవారు డిసెంబరు 12 వ తేదీదీ నామినేషను ఆఖరురోజుగా పెట్టినందువల్ల డిసెంబరు 9 వ తేదీనగాక 4 వ తేదీనే సెంట్రల్ పార్లమెంటరీబోర్డు సమావేశమౌతుందని మౌలానాఅజాదు ప్రకటిస్తున్నారు.

కాంగ్రెసు కార్యసంఘ సమావేశం డిసెంబరు 6 నే జరుగుతుందనికూడా ప్రకటించారు.

విశాఖపట్నంలో నౌకా నిర్మాణము

బొంబాయి, నవంబరు 22: భారత నౌకా నిర్మాణ చరిత్రయందు మొదటి తూరి విశాఖపట్నమునందలి భారతనౌకా నిర్మాణ కార్ఖానాలో నౌకా నిర్మాణము ప్రారంభము కానున్నది. మొదట 8 వేల టన్నులసరుకుల ఓడలను రెంటిని నిర్మించెదరు కాని నిర్మాణమునకు 1946 సం॥ ప్రారంభమున ఉపక్రమించెదరు. వీని నిర్మాణము పూర్తి యనుటకు 12 నుండి 18 మాసములు పట్టును. యుద్ధమునకు పూర్వము 8 వేల టన్నుల నావ నిర్మించుటకు 10 లక్షల రూపాయలు ఖర్చుపడుచుండెను. ఇప్పుడు 30 లక్షల రూపాయలనుని అంచనా వేయబడుచున్నది.

సముద్రమార్గమునకు యోగ్యమగు పెద్ద నావలను నిర్మించి వానిని బ్రిటిషుప్రభుత్వ వశముగావింప ఈ భారతకంపెనీ యుద్ధ సమయమున సూచనగావించి యుండెను. కాని ఈ సూచన నిరాకరింపబడినట్లు తెలియుచున్నది. యుద్ధసమయమున ఈ కంపెనీ కొయ్యబొట్లను ఒక చిన్న అడ్మిరాలిటీ ప్లాటింగుడాక్‌ను గనులు ఊడ్చు నావలుమాత్రము నిర్మించియుండిరి. విశాఖపట్నం నౌకానిర్మాణ కార్ఖానాలో ఒక సమయమున 15 నావలను నిర్మింపనీలనునని చెప్పుచున్నారు. (అ. ప్రె)

కలకత్తా, నవంబరు 23: మొన్నరాత్రి జనసముదాయాన్ని సర్దుతూ ఉండిన శ్రీమతి జ్యోతిర్మయి గంగూలీ నిన్న మోటారు ప్రమాదంలో మరణించింది.

ఆజాద్ హింద్ ఫౌజు స్థాపన విధానము

లాల్ ఖిల్లా విచారణలో కథావివరణ

డిఫెన్సు పక్షము కోరికచెల్లినది

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

లాల్ ఖిల్లా న్యూఢిల్లీ, నవంబరు23: ఈ రోజున బెంగాల్ సేపర్స్ మైనర్స్‌కు సంబంధించిన జమేదార్ ఇల్తఫేరజాకు సాక్ష్యముతో విచారణ ప్రారంభమయింది.

రజాకు సాక్ష్యము.

నేను సింగపూరులో ఖయిదీ అయినాను. నన్ను చాలా కాంపులకు మార్చినారు. 1943 జనవరిలోనో ఫిబ్రవరిలోనో నేను ఉన్న డిక్సన్ కాంపుకు పానవాజు వచ్చి ఆ. హిం. ఫౌజులో చేరదలచిన వారు చేరవచ్చునని ఉపన్యాసం ఇచ్చాడు.

1943 నవంబరు మాసములో కాంపులో చాలా యిబ్బందిగా ఉన్నందువల్ల ఆ. హిం. ఫౌజులో చేరాను. నాకు బిడవరిలో శిక్షణము యిచ్చారు. నేను ఉన్న పటాలము 1945 జనవరిలో మింగల్‌ఖాన్ చేరింది. మా రెజిమెంటుకు కమాండర్ సహగాల్. పోపొకొండలకు దండు పోవలెనని కెప్టెన్ సహగాల్ ఉత్తరువులు యిచ్చినాడు.

సాక్ష్యము ఇంకా సాగుతూ ఉంది

లాల్ ఖిల్లా న్యూఢిల్లీ, నవంబరు 22: ఈరోజు కోర్టువార్తల్లో గ్రంథమంతా మహాహుసారుగా నడిచింది. అనేక పర్యాయములు ప్రాసిక్యూషన్ కవున్సెల్ ఇంజనీరున్నూ, డిఫెన్సుకవున్సెల్ దేశాయియున్నూ వాగ్యుద్ధము చేశారు. ప్రాసిక్యూషన్ సాక్షులు యీరోజున ఇద్దరు-అందులో ఒకరు ఇంగ్లీషు రానివారు-ఇద్దరికిచేతనూ ముద్దాయిలు దౌర్జన్యముచేసినట్లు రుజువుచేయడానికి ప్రాసిక్యూషన్ వారు ప్రయత్నము చేసినారు. కాని విఫలులయినారు. తమను ముద్దాయిలు పీడించినట్లుకాని, తమ విషయములో అత్యాచారము చేసినట్లుకాని సాక్షులు లుభయులున్నూ ఉద్ఘాటించలేకపోయినారు. పైగా ఈనాటి సెంజోసాక్షి (ప్రా. సా. 3) సుబేదార్ మేజర్ బాబూరామ్ సాక్ష్యము చెపుతూ పానవాజు ఆ. హిం. ఫౌజుకు వదలిపోవిన నీరు సరఫరాచేసినట్లున్నూ ఆస్పత్రివిభాగానికి డబ్బు యిచ్చినట్లున్నూ తానున్నూ యింకా యితరులున్నూ కలిసి అయిదు వేలడాలర్లవరకున్నూ విరాళాలు యిచ్చినట్లున్నూ చెప్పినాడు. వాలంటీర్లకు న్నూ నాన్ వాలంటీర్లకున్నూ తేడా లేదనిన్నీ ఆ. హిం. ఫౌజు భారతదేశ స్వాతంత్ర్యముకోసము పోరాడదలచినసంస్థ— అందులో చాలా మంచిసంస్థగా ఉందని తనకు తోచి అందులో చేరినట్లున్నూ రెండోమారు ఆజాద్‌హింద్ ఫౌజు ఏర్పడ్డప్పుడు ఫౌజువారు జపానువారి కీలుబొమ్మలనవె ప్రవర్తిస్తారని తనకు తోచుటవల్ల చేరలేదనిన్నీ బాబూరామ్ చెప్పినాడు.

ముద్దాయిల అత్యాచార విషయములో ప్రాసిక్యూషన్ వారు ఈనాటి మొదటి సాక్షి (ప్రా. సా. 2) ధర్‌ఘల్‌కరు మీద ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ధర్‌ఘల్‌కరు చెప్పిన అత్యాచారాలు ముద్దాయిలకు సంబంధించినవికావు. మరిన్నీ తనను ముద్దాయిలు పీడించలేదనిన్నీ ఆ. హిం. ఫౌజులో చేరమని బలవంతము చేయలేదనిన్నీ కొంతమంది యుద్ధఖయిదీలను ఫలేఖాన్ సింగారాసింగున్నూ కొడుతూఉండగా చూచినాను అనిన్నీ ధర్‌ఘల్‌కరు చెప్పినాడు. అప్పుడు డిఫెన్సు వారి జూనియరు కవున్సెల్ అపఫాలీ లేచి అందుకు ఆభ్యంతరము చెప్పినాడు. ముందువిచారణ చేయబోయే ముద్దాయిలకు సంబంధించిన విషయాలు సాక్షిచెపుతున్నాడనీ ఈ విచారణలో ఆ విషయాలను ప్రస్తావించ లేదనిన్నీ ఆభ్యంతరము ఆపఫాలీ తెలియజేసినదానికి కోర్టువారు ఆయిష్యా సరిస్కారము చేయవలసివచ్చింది. అందుకుగాను కోర్టువారు లేచిపోయి ఆలోచించి సాక్షి పేర్లు చెప్పవలసినపని లేదని నిర్ణయించినారు. అంతట సాక్షి తనను ఆఫీసరుగా పాటించలేదనిన్నీ సరి అయిన భోజనము పెట్టలేదనిన్నీ చెప్పినాడు. అంతట ధూలాభాయి దేశాయి లేచి సాక్ష్యము కేవలము కౌలహాలనగుగా ఉందనీ ఈ కేసుకు సంబంధించింది కాదనిన్నీ చెప్పినాడు.

న్యూఢిల్లీ, నవంబరు 22: ఈనాటి మొదటిసాక్షి ((ప్రా. సి. 2) ధర్‌ఘల్‌కర్ ఈయన 1941-42 సంవత్సరాలలో మలయా యుద్ధములో పాల్గొన్న కమీషన్డు ఆఫీసరు.

ఆ. హిం. ఫౌజు దేశ్రాటులను గురించి సాక్ష్యమిస్తూ "నాకు ఆ. హిం. ఫౌజుతో యేవిధమయిన సంబంధమూ లేదు. ఆఫౌజులో నా రెజిమెంటు వారిని చేరకుండా చేసినాను. నన్ను సలహా అడిగిన యితరులకుకూడా ఆఫౌజులో చేరవద్దని సలహా యిచ్చినాను" అని చెప్పినాడు.

2 వ పేజీ చూడుడు

మదరాసు టాటూ

105 డివిజనూ కమాండు వారు మద్రాసులో ఒక గొప్ప ప్రదర్శనము గావించుటకు మంచి ధనియైన తరుణము యెన్నుకొనినున్నారు.

ధర్మము కొరకు అక్షరాజ్యములతో పోరాడుతూ పోరాడిన సంగ్రామము విజయప్రదముగా ముగిసి చరిత్రలో కలిసిపోయినది. దానిని గురించి పరిపూర్ణగ్రంథము లింకను సంపూర్ణముగా తయారు చేయబడలేక పోయినప్పటికి, వాటిలోని కొన్ని ఘట్టములు, క్లయివు మొదలు సుబేదార్ సుబ్రహ్మణ్యంవరకు, సుద్రాసును గురించి దాని యోధులను గురించి, వారి త్యాగ విశేషప్రదర్శనము, దక్షిణ యిండియా ప్రజలకు ముదావహముగా నుండగలదు.

ఇంకొకవిషయమేత్యాగూడ యీగొప్ప ప్రదర్శనము సకాలమైనదిగా వుండగలదు. యుద్ధము అయిపోవుటాక. కాని మన యిండియన్, బ్రిటిషు సైన్యములు అక్షరాక్రమణ కాలములలో ఆ క్రమణ కాలములలో నిలుస్తున్నవి కానలసినయుండును. కాబట్టి వారిని ప్రత్యేకమైన మనుష్యులుగా మంచి వారికి పోలికలు, పరుపాయములు చేకూర్చవలసిన అవసర మెంతేని కలదు. కాబట్టి యీప్రదర్శనము తాలూకు లాభ మంతయును సమర్పణ చేసి అవసరమైన అండి లేక ఫండుపు యివ్వబడును. కాబట్టి యీ రెండు కారణములచేత, ప్రతిరోజు 17,000 నుండి మద్రాసు పౌరులు, డిసెంబరు 19 నుండి 22 వరకు వచ్చి చూచి మెచ్చుకొనవలసి విజ్ఞప్తింపబడుచున్నది.

మదరాసు టాటూ.

ఇండియన్ కాఫీ బోర్డు

వేలములు—లోయర్ గ్రేడ్లు.

బోయర్ రకపు కాఫీ మెసూరులో 1945-వ సం॥ నవంబరు 30-తేదీ డిసెంబరు 1-వ తేదీలు సుమారు 80 టన్నులున్ను, కోయంబత్తూరులో డిసెంబరు 8-వ తేది సుమారు 10 టన్నులున్ను, చికమగలూరులో డిసెంబరు 6-వ తేది సుమారు 30 టన్నులున్ను, పట్టిపీరండట్టిలో డిసెంబరు 10-వ తేది సుమారు 12 టన్నులున్ను వేలములో అమ్మబడును.

ఈ కిలములలో కాఫీ డీలర్లు గూడమ్మాడి పాట పెట్టవచ్చును. మిగతా వివరములు వేలము పరములు ఆఫీసు కోట్ల అసిస్టెంటు కంట్రోలర్ల నుండి గాని వేలము తేదీలయందు పూర్వ యేజంట్లద్వారాగాని తెలిసికొనవచ్చును.

Bangalore, November 20, 1945. } M. V. VELLODI, CONTROLLER OF COFFEE.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 2916 ఆఫ్ 1945
వాది: టి. కుప్పుస్వామినాయుడు.
ప్రతివాదులు: 1. ఎస్. ఖాజాహుసేన్ సాహెబ్, 2. షేక్ అబ్దుల్లా సాహెబ్.

ప్రతివాదులకు యిందుమూలమున తెలుపబడేయనగా, మీయిద్దరు వ్రాసి యిచ్చిన ప్రాంసరీ నోటు తొలూకు బాకీ రు. 1360/-లు ఖర్చులతో రాబట్టుకొనుటకు వాది మీపైన దెచ్చినదావా నేటి జడ్జిగారి దొరుకు పనివారమైన 29-11-45 వాయిదా వేయబడివున్నది. ఆరోజు మీరు హాజరు కానిచో దావా మీపరమునను పరిష్కరింపబడును.

మదరాసు 22-11-45 } టి. త్యాగరాజన్, వాది తరఫు అడ్వకేటు

కంటిపొర దెగ్గువు ఐస్వూర్ (రిజిష్టర్డు) వాడిచూడుడు. కంటి పొరకు గ్యారంటీ మందు ఆపరేషనులేకుండ వేనకు వేల మందికి గుణ మిచ్చినది. ప్రపంచమంతట వాడబడుచున్నది. వివరములు పుస్తకము. ఖరీదు రు. 3/- పోస్టేజి 12 ఆణాలు.

చెవుడు కొంచెముగాని పూర్తిగాని వున్నచెవుడు, తడికరదాలు నాలుగు వారములలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యీమందువల్ల గుణమగును. ఇంటిలో చేసుకొనే మూలికా చికిత్స. నూటికి నూరుపాళ్లు గుణమిచ్చును. కోరినవారికి వివరములు పంపబడును.

కుష్టు బొల్లి పాతదైనను, కొత్తదైనను 4 వారములలో ఇంటివద్ద ప్రపంచ ఖ్యాతిగాంచిన మూలికా చికిత్సవల్ల గుణపరుచును. కోరినవారికి వివరములు పంపబడును.
KAMALA WORKS, Panchpota, Bengal.

6 SHOT REVOLVERS
NO LICENCE REQUIRED
AUTOMATIC REPEATER

6 గుండ్ల రివాల్వర్లు

లైసెన్సు లేదు, ఆటోమాటిక్ రిపీటర్

దొంగలు, క్రూరమృగాలను బెదిరించే ఆటోమటిక్ రిపీటరు. అరుగుళ్ల ప్రేల్చి, నిజమైన రివాల్వరంత శబ్దంయిచ్చును. నిప్పురవ్వలుగూడ లేచును. క్రూరమృగాలు వశులను బెదిరించవచ్చును. లైసెన్సు అవసరం లేదు. ఖరీదు నెం. 7777 రు 6-8; 35 గుండ్లు. వుచితము. నెం. 8888 రు 7-13 లు 45 గుండ్లు ఉచితము. నెం. 9999 రు 8-12; 55 గుండ్లు ఉచితము. అయిల్ రు 1-4 అదనము. పోస్టేజివేరు. మైన తెలివినవి యుద్ధమందు ధరలు. 5 (2-57)
ALLIED TRADERS LTD., (A.P.) LAHORE

గొప్ప రకాలు! గొప్ప పోటీ!!
నవరత్న బంగారం - గాజులదీపస్తంభము, బొమ్మల చెక్కుట తప్పుకు.
ఉంగరములు
ఇది బంగారు గిల్టువేసినది కాదు. లోపల రోలుపు గిల్టుమీద బంగారు రేకు తొడుగుతుంది యుండి, కొద్ది ఖరీదుతో ఎక్కువ గొరవము.
ఉంగరము 1-4 కూ. 10-0 0.
ఇ. సి. చార్జి కూ. 0-10 0.
టి.సి. నాగలింగప్ప & కో
230, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు.
ఏజంట్లు:— శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, కడపవారి బిల్డింగ్సు, సికింద్రాబాద్.

ఎలెక్ట్రో ప్లేటింగులు

మేలురకము నికిల్, రాగి, తగరం యెలెక్ట్రోప్లేటింగులకు దయచేసి ఒకసారి మద్రాసు, 84, సిడెన్ హామ్సురోడునందలి "మయా యిండస్ట్రీస్" వారిదగ్గరకొని వచ్చి చూడండి. ఏజెంట్లు:—
ఇండస్ట్రియల్ & ట్రేడ్సు కార్పొరేషన్
109, మింట్ స్ట్రీట్, మదరాసు.

అనుభవంగల
ఈ చేతికి
అతి ఆధునిక గవేషణం
తెలుపు
కలత + ఆస్యూర్ = ఉక్కు
ఆస్యూర్ పూత గల కలత ఏ విధంగానూ హానికరము కాదు. భోజనములు నోట్లోనుండుటలో దాదాపు పరిపూర్ణముగా వాడగల్గును.
ఆస్యూర్
సోల్ డిస్ట్రిబ్యూటర్లు.
శ్రీనివాస్ జనరల్ ట్రేడింగు కంపెనీ
148, ట్రాడ్సు, మద్రాస్.
సోల్ ఏజెంట్స్ అండ్ మాన్యుఫాక్చరర్స్:
సెంచరీ పెన్ ఇండస్ట్రీస్ కంపెనీ.
బెంగుళూరు. ASKU K-4 76

గంటల పంచాంగం

పార్థివ సం॥ కార్తిక బ॥ పంచమి
1945 సం॥ నవం 24 శనివారం
శే॥ పం ప11-28 పుష్య రా 2-30 వర్జ్యం ప 10-36 మొ 12-11 కు.
బ॥ షష్ఠి నవం 25 ఆదివారం
ఆ॥ష ప 10 45 ఆర్ద్ర రా2-46 వర్జ్యం సా 3-24 మొ 6-1 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక బ॥ పంచమి
శనివారము

జావా సంక్షోభము

మిత్ర రాజ్యాలవారు మహోత్కృష్టమైన ప్రజాస్వాతంత్ర్య ధర్మసంస్థా సనార్థమై గడచిన సంగ్రామమును చేశారు. ఒక దేశాన్ని ఇంకొక దేశం అక్రమంగా ఆక్రమించి పీడించడం కేవలం ఫాసిస్టు తత్వం. నాజీతత్వం. అటువంటి నాజీతత్వాన్ని నిర్మూలించి ఆయా దేశాలలో ప్రజల యిష్టానుసారమైన ప్రభుత్వపద్ధతినే ఏర్పాటు చేయవలెనని మిత్రరాజ్యాలవారు ప్రకటించారు. ఆధర్మసంకల్పంతోనే యుద్ధంచేశారు. యుద్ధంచేసి గెలిచారు.

కాని, యిప్పుడు జావాలో బ్రిటిషు సేనలూ, డచ్చి సేనలు దిగి జావా ప్రజలు ఏర్పాటు చేసుకొన్న స్వతంత్ర ప్రభుత్వ పీఠమును ప్రతిఘటించి ఇండోనీసియా స్వాతంత్ర్యవాదులపై ఫిరంగులను కాల్చుచున్నవి.

ఈ రాజ్యం డచ్చివారిది. కాని, అట్టి డచ్చిరాజ్యంలో బ్రిటిషు సేనలు జోక్యం కల్పించుకొని అచటి ప్రజాస్వాతంత్ర్యోద్యమమును అణచివేయుట కెందుకు ఫిరంగులను కాల్చవలెను? అందుకు ఇండియా సహాయకార్యవర్గమైన ఆర్థరు హెండర్సను గారు ఒక సమాధానం చెప్పారు. ఈస్టుయిండీసు దీవులలో జపాను సేనలు కొన్ని ఉన్నాయి. గనుక, ఆ జపాను సైనికులను నిరాయుధులను చెయ్యాలన్నారు. అంతేకాకుండా యీస్టుయిండీసు దీవులలో జపానువారిచే పట్టుకోబడి యుద్ధ ఖైదీలుగా ఉంచబడినవారు చాలామంది ఉన్నారు. వారిని విడుదల చేసి తీసికొని రావలసిన బాధ్యత బ్రిటిషువారికి ఉన్నదన్నారు. ఈ రెండు కారణాలవల్ల బ్రిటిషు సేనలు జావాలో ప్రవేశించాయని హెండర్సనుగారు అన్నారు. కాని ఆ సమాధానమును వారు చెప్పిన కొలది దినముల పిమ్మట బ్రిటిషు ప్రధానియైన ఆట్లీగారు హెండర్సనుగారి సమాధానం సరియైనది కాదన్నట్లుగా ఎంచి మరొక సమాధానం యిలా చెప్పారు. ఈస్టు యిండీసు దీవులలో తిరిగి యథాపూర్వముగా డచ్చి ప్రభుత్వమును ప్రతిష్ఠించవలసిన బాధ్యత బ్రిటిషువారికి ఉన్నది గనుక ఆ సంకల్పంతోనే జావాలో బ్రిటిషుసేనలు దిగి జోక్యం కల్పించుకొన్నవని స్పష్టంగా అన్నారు. జావాలోని స్వాతంత్ర్యవాదులపై ఫిరంగులను కాల్చుటకు భారతీయ పటాలములను కూడా తీసుకొని వెళ్లారు. ఘూర్ఖా పటాలములతోను, మరాటీ పటాలములతోను ఇండోనీసియనులపై యుద్ధంచేయిస్తున్నారు. డచ్చి ప్రభుత్వాన్ని యీస్టుయిండీసులో తిరిగి ప్రతిష్ఠించడమే బ్రిటిష్ సంకల్పమని అట్లీ ప్రధాని అన్నాడు. కాని బ్రిటిషు యుద్ధశాఖా కార్యదర్శియైన లాసన్‌గారు అంతకుపూర్వం సింగపూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచూ ఈస్టు ఇండీసులో డచ్చిప్రభుత్వాధికారమును తిరిగి ప్రతిష్ఠించవలసిన బాధ్యత తమకు(అనగా బ్రిటిషువారికి) లేదన్నారు. ఈ విధంగా బ్రిటిషు ప్రభుత్వ మంత్రులలోనే ఒకరు చెప్పిన మాటను ఇంకొకరు ఖండిస్తున్నారు. హెండర్సనుగారున్ను లాసనుగారున్నూ ఒక విధంగా చెప్పితే, ఆట్లీగారు ఇంకొకవిధంగా చెప్పియున్నారు. ఏమైనప్పటికీ బ్రిటిషు ప్రధానమంత్రియైన ఆట్లీగారు చెప్పినదే బ్రిటిషు సంకల్ప నిర్వచనంగాఉంది.

డచ్చి ప్రభుత్వమువారుకూడా యిండోనీసియాకు ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వమును ప్రసాదించవలెననే సంకల్పముతో ఉన్నట్లుగా తమ అభిప్రాయమును ఇంతవరకూ వెల్లడించలేదు. ఇదివరకే జావాలో ఏర్పడియుండిన స్వతంత్ర ప్రభుత్వ పీఠమునకు డా॥ సోకర్నో గారు అధిపతిగా నుండిరి. వీరు జపాను పక్షాభిమానులని అనుమానించారు. కాని, ఆయన ప్రధానామాత్యపదవినుండి తొలగిపోయినాడు. వారిస్థానే డా॥ శరీర్ గారు వచ్చారు. వీరు డచ్చివారి యెడల అనుకూలభావం చూపించవచ్చునని అనుకున్నారు. కాని, డా॥ శరీర్ గారు కూడా జావా ప్రజల స్వాతంత్ర్యమే తమ ముఖ్య లక్ష్యమని వెల్లడించారు. "డచ్చివారిని మేము ద్వేషించడం లేదు. కాని, యీస్టుయిండీసు దీవులు డచ్చివారి వలసరాజ్యంగా ఉండవలెనని వాదిస్తే అందుకు మేము అంగీకరించం" అని డా॥ శరీర్ గారు ఖండితంగా ప్రకటించారు.

నేటివార్తలలో ఇండోనీసియా స్వతంత్ర ప్రజాప్రభుత్వ పీఠాధికారులు ఇలా ప్రకటించారు:

"డచ్చి సేనలు యిక్కడ మా గ్రామాలను తగులబెట్టడం, మా ప్రజలను సంహరించడం నిలిపివేయాలి. యుద్ధం చాలించవలసినదని డచ్చివారు తమ సేనలకు ఉత్తర్వు చేసినట్లయితే, అప్పుడు మేము డచ్చి అధికారులతో సౌమ్యంగా సంప్రతించుటకు రాగలము."

డచ్చి ప్రభుత్వ ప్రతినిధులకు, ఇండోనీసియా స్వతంత్ర ప్రభుత్వప్రతినిధులకు నేడు సంప్రతింపు సమావేశం జరుపుటకు బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులు మధ్యవర్తిత్వ మూలంగా కొంత సన్నాహము జరిగింది కాని, అట్టి సంప్రతింపు సమావేశం జరుగలేదు.

ఇండోనీసియాలో ప్రజ్వలించుచున్న ప్రజాస్వాతంత్ర్య జ్వాలను సులభంగా చల్లారచు. డచ్చివారికి సామ్రాజ్యదాహం పోవాలి. డచ్చివారికే కాదు. ఫ్రెంచి యిండోచైనాలో ఫ్రెంచివారి సామ్రాజ్యదాహంకూడా యిదేవిధంగాఉంది. అక్కడకూడా బ్రిటిషు సేనలు ప్రజాస్వాతంత్ర్యోద్యమాన్ని అణచివేయడానికి సాయం చేస్తున్నాయి. ఇంగ్లండులో కార్మిక పక్ష మంత్రివర్గం వచ్చినప్పటికీ, సామ్రాజ్యకాంక్షలో మార్పు కన్పించలేదు. ఆశ్రమం స్వీకరించినప్పటికీ ఆశలు అంతరించలేదు. జావాలో ప్రజాప్రభుత్వ మేర్పడవలెనని అట్లీ ప్రధాని వెల్లడించడం లేదు. డచ్చివారికి తాను ఆ మంత్రం ఉపదేశిస్తే భారతదేశంలో కూడా ప్రజాప్రభుత్వమును ఏర్పాటు చేయవలసి వచ్చునన్నదే కారణంచేతనే ఆ విధంగా ప్రకటించి యుండకపోవచ్చు. ఈ స్వాతంత్ర్య కాంక్షనేడు ఇండోనీసియా సంక్షోభకారణ.

కలకత్తాలో అశాంతి

(1-వ పేజీ తరువాయి)

గుర్రాలు ధరించిన సిపాయీలు కార్లల్లో తిరుగుచు మిలిటరీ లారీలకు ముందూ వెనకా ఉంటున్నారు. ఈ ప్రాంతంలో ఫేతాహంగా ఉన్నది. సందుల్లోను వీధుల్లోను జనం గుంపులుగా చేరి కేకలు వేస్తున్నారు. దవాణా స్తంభించిపోయింది. ఏదన్నా వాహనం కన్పిస్తే రాళ్ళు రువ్వుతున్నారు. నిన్నను నిప్పంటించిన మిలిటరీ లారీలు యీ ప్రొద్దున్న కూడా తగులబడుతూనే ఉన్నవి. మామూలు పోలీసు జట్లు మోటారువాహనాల్లో వీధులు పొడాకొస్తున్నారు. లారీలు పుచ్చుకున్న గుర్రాపోలీసు రివాల్వరుతో సాష్టాంగే ఎక్కువగా కన్పిస్తున్నారు.

నగరం ఉత్తరభాగాన కూడా రెండు మిలిటరీ లారీలకు నిప్పంటించారు.

నూట్లుఉన్న భారతీయులను కూడా ప్రజలు అటకాయించి దేశవాళీ వేషం ధరించ మంటున్నారు. నిన్న కొన్ని హోటళ్లు కొందరి హోట్లు, పైలు ఊడదీశారు. ఈ ఉదయం ఆఫీసుకు పోతున్న ఒకణ్ణి పహరాలో జనం నిలిపి ఇంటికిపోయి బట్టలు మార్చుకోవాలని పంపివేశారు.

ఉత్తర కలకత్తాలో కొన్నిచోట్ల మిలిటరీ ట్రక్కులపై రాళ్లు ప్రయోగించి అటకాయించ బోయారు. పోలీసులు లారీల్లో గస్తీ తిరుగుచున్నారు.

కలకత్తా కార్పొరేషను పంపింగు స్టేషన్లలో పనిచేసేవారు సమ్మెకట్టి నందున నిప్పు నార్పే ఫైర్ బ్రిగేడ్‌కు నీటి సప్లయి లేకపోయింది. పంపు మెయిన్లల్లో ఎక్కడా నీటిచుక్క లేదు.

ఈ రెండు రోజుల కాల్పులకు నిరసనగా రవాణా సంఘంవారు నిన్న నేడు సమ్మెకట్టారు. ముందు సంగతి విచారించడానికి ఆయా యూనియన్ల పనివారు నేడు సమావేశ మౌతారు. ఆఫీసుల్లో పనులు చేసే స్త్రీ పురుష బాహుళ్యమంతా యూరపియన్ ఆంగ్లోఇండియన్ కన్నెలు సహా కాలికి బుద్ధి చెప్పకోవలసి వచ్చింది.

కార్పొరేషన్ పనివారల సమ్మె ఇందుకు సంబంధించిందికాదు. 45 కోర్కెలు తెలుపుతూ వారిచ్చిన నోటీసు గడువు తీరిపోయినందున వారు నిన్న సాయంత్రం సమ్మె నిశ్చయించారు. 20 వేలమంది పనివాళ్లు ఇందులో పాల్గొంటున్నారు. ఇప్పుడు నగరానికి నీళ్ళుతేక 2000 గొట్టపు నూతులలోంచి తోడుకుంటున్నారు. అవసరమైతే ప్రభుత్వంవారు మిలిటరీ కూలీలచేత పనిచేయిస్తారు. ఏ నూతివద్దగర చూచినా జనం ఒకేపొద్దుగా బారులుతీర్చి ఉంటున్నారు. ఈరోజుగాయేమో నివారణోపాయం జరగకపోతే రేపటికి నీటియెద్దడి మిక్కుటం అవుతుంది.

కలకత్తా కాలేజీలు వచ్చే సోమవారం వరకూ మూసివేశారు.

ఈ మధ్యాహ్నం ధర్మతలాలో జరిగిన కాల్పుల్లో 4 గురు మరణించారు. ఒకరు ఆస్పత్రి బార్లోను, మిగతా వారు ఆస్పత్రిలోను మరణించారు. అనేకులకు గుండు దెబ్బలు తగిలినవి కానీ ఎందరికో లెక్క తెలియదు. ఈచర్యవల్ల 44 గురికి ఆస్పత్రిలో ప్రవేశం కలిగింది.

భవానీపూరు ప్రాంతంలోని రెండు కాల్పులదెబ్బలూ ఒకరి చావు తేలింది. అక్కడినుంచి 42 మందికి ఆస్పత్రి యోగం పట్టింది. వీరిలో 15 మందికి గుండు దెబ్బలు తగిలినవి.

చిత్తరంజన్ సేవాసదన ఆస్పత్రికి డాక్టర్ బిధానచంద్రరాయిపోయి వైద్యోపచారం యేర్పాటు చేశారు.

ఖాక్సార్ ఒకడు హజారో రోడ్డు ప్రాంతపు కాల్పులో మరణించినట్లు ఖాక్సార్ కచ్చేరీనుంచి తెలుస్తున్నది.

ధరంతలా కాల్పుల అనంతరం ప్రజలు చెదరిపోయారు. ఇంతలో శాంప్రసాదు, నళినాక్షి సన్యాలు ప్రభృతులు వచ్చి సమాధానానికై ప్రయత్నించారు.

కొంతసేపటికి ఆ లక్షమంది ప్రజా సమూహం పోలీసు బారుల మధ్యనుంచి నడుస్తూ ఎస్ప్లనేడ్ మీదుగా డాల్హౌసీ స్క్వేరుకు చేరింది. ప్రజలు కోలాహలంగా జయకేకలు పెడుతూ జై హింద్, మార్వలీబోస్ జిందాబాద్ అనే అరుపులు అరుస్తూ కోలాహలంగా కాంగ్రెసు, ముస్లిం లీగు, హిందూ సభ, ఖాక్సార్ వగైరా పతాకాలు ఎగరేసు కొంటూ గవర్నమెంటు హౌసు పక్కనుంచి డల్హౌసీ స్క్వేరు మీదు పక్కలా తిరిగి బెంగాల్ గవర్నమెంటు కచ్చేరీ ముందునుంచి లాల్ బజారులోని పోలీసు కార్యస్థానం పక్కగా పోయారు. వందేమాతరం, మార్వలీ సుభాష్‌కీ జై, క్విట్ ఇండియా, పోలీస్ జులుం మురదాబాద్, అనే నినాదఘోషకు అంతులేకపోయింది.

భవానీపూర్ ప్రాంతంలో 12 మిలిటరీ లారీలకు నిప్పంటించారు.

మొన్న సాయంత్రం కాల్పిన తావునే ధర్మతలా వీధిలోను మరి రెండు చోట్లను పోలీసులు లాఠీచార్జి అనంతరం కాల్చారు. వెల్లింగ్టన్ స్క్వేరుకంటి ప్రజలు ధర్మతలాకు వెళ్లారు. అలా ఊరేగింపువద్ద నిన్న మరణించిన విద్యార్థి శవాన్ని ఆడంబరపేరూ చేయకుండా దహనం చెయ్యమని శరచ్చంద్రబోసు సలహా చేశాడు.

భవానీపూరులో రెండుచోట్ల కాల్చారు. అక్కడ ఒకడు మరణించాడు.

వివరాలు

కలకత్తా, నవంబరు 22: విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆ. హిం. ఫౌజు సంధర్భాన రెండోరోజులు ఉత్సవం చేశారు. 16 గంటలతిమ్మ అనంతరం ప్రొద్దున దెదిరిపోయిన విద్యార్థులు యీ మధ్యాహ్నం తిరిగి డల్హౌసీస్క్వేర్ సుఖం పట్టారు.

వేలకొద్దీ విద్యార్థులు నినాదాలుఘోషిస్తూ గవర్నరు ఆర్. జి. కేసీకాపరముంచే భవంతి ముందునుంచి కోలాహలంగా స్క్వేర్‌కేసిపోయారు. ఆపాలని పోలీసులు ప్రయత్నించారు గాని లాభంలేకపోయింది.

నిన్నను ప్రజాసమూహం మూగిన వెల్లింగ్టన్ స్క్వేరు ఇవ్వాళ మధ్యాహ్నానికి నేల యీనిన దండుగా యిసుక వేసినా రాలనట్లు కన్పించింది. నగరం అనేక ప్రాంతాల నుంచి ఊరేగింపులు బయలుదేరి వెల్లింగ్టన్ స్క్వేర్‌వద్ద లక్షమంది బలగంలో జేరినవి. నేతాజీ సుభాష్చంద్రుని చిత్రపటాలనే కులచేళ్లల్లో కన్పించినవి. అటూ యిటూ లాఠీలు పుచ్చుకున్న పోలీసులు బారులుతీర్చగా ప్రజలు కదం కదం బఢాయేంజా అంటూ కట్టుబాటుగా జేర్లారు.

బ్రిటిష్ అమెరికన్ సోల్జర్లు వెల్లింగ్టన్ స్క్వేరువద్దజేరి ఫొటోలు తీశారు. లక్షపు మించిన జనాభా ఉంటుందని అంచనా వేశారు. మొదటిసారిగా విద్యార్థులు కూడా పాల్గొన్నారు. విద్యార్థులు అశాంతిగా ఉన్నారు. సాంత్వనంగాచేసిన ఉపన్యాసాలు చెలామణి కాలేదు. జై హింద్, జనగణమన అనే నినాదాలు మిన్ను ముట్టినవి.

మగవారి తెలతెల్లని బట్టలు, ఆడవారి రంగు రంగుల చీరెలు ఆనూర్యకాంతిలో మెరిసిపోయినవి.

అక్కడినుంచి విద్యార్థులు కలకత్తా మెడికల్ కాలేజి హాస్పిటలుకు పోయారు. నిన్న విశాతుడైన విద్యార్థి శవం అక్కడున్నది. కాలేజీకి ముందు పెద్ద ఇనపకంచె ఉంది. జనం ఆ కంచె మీది కెక్కారుకాని ప్రవేశించలేదు. వెంకటే ఉన్న పార్కు కెరటాలు కొట్టునట్లే ప్రజాసముద్రంగా ఉంది.

అమెరికన్ సోల్జర్లు ఎవ్వరూ కలకత్తాలో అడుగుపెట్టకూడదని అమెరికన్ సేనాధిపత్యంవారు ఉత్తర్వు జారీచేసి, నగరంలో నున్నవారిని బైటకు పంపివేశారు.

రాత్రిటికి పరిస్థితులు విషమించినవి. ఆస్పత్రుల్లో జేరుతూనే ఉన్నారు. పోలీసులకు విరామంలేకుండా ఉన్నది. చచ్చినవారెందరో, గాయాలెందరికో తగిలినవో ఆస్పత్రులవారు గాని, పోలీసులు గాని చెప్పలేకుండా ఉన్నారు. ఈ రోజులలో ఆస్పత్రులు సమర్థంగా ఉన్నాయి. అశాంతి రేగే సూచనలులేవు. సంచరించ తీవ్రమౌతున్నదని ఒకపోలీసు ఆఫీసరు అన్నాడు,

10 మంది అమెరికన్ సోల్జర్లు, పలువురు బ్రిటిష్ సోల్జర్లు దెబ్బలుతిన్నారు.

అమెరికన్ ఆఫీసర్లను యిద్దరిని పట్టుకొట్టారు. అలజడిలేని యితర ప్రాంతాల్లో ప్రశాంతిగా ఉన్నా బెదురు బెదురుగా ఉంది.

మొత్తం 22 ట్రక్కులు దగ్ధమైనట్లు తేలుతున్నది.

నిన్నటిమాదిరి సంఘటనలు వివరించడానికి నాయకులు పలుసుబడి చూపాలని గవర్నరు కేసీకోలో కోరాడు. శరచ్చంద్రబోసు, శ్యాంప్రసాదముఖర్జీ, బంగాలీ కాంగ్రెసధ్యక్షుడు సురేంద్రమోహన ఘోషు ప్రజలను శాంతించమంటూ విజ్ఞప్తులు చేశారు. ఇంతవరకు ట్రాము లేవీ దెబ్బతినలేదు.

పోలీసు డెప్యుటీ కమిషనరు నార్టన్ జోన్స్ భవానీపూర్ పోలీసు స్టేషను ముందు జేరినప్రజను సర్దుతుండగా ఎవరో రాయి విసిరారు—కణతమీద గాయమై పెద్దగు కారింది.

మిలిటరీ ట్రక్కుల వగైరా అనేకం తగలబెట్టబడినవని తెలుపుకూ మిలిటరీ అధికారులు ప్రజలను హెచ్చరికగా ప్రకటన ఒకటిచేశారు. మిలిటరీ జేయానికి అవసరమైనంతవరకు బలప్రయోగం చేయడమనునీ ప్రభుత్వం కోరితేగాని మిలిటరీవారు యీ గల్లంతుల్లో జోక్యం చేసుకోరని సదరు ప్రకటనలో తెలిపారు.

ముస్లింలీగు యీ ఆందోళనలతో యేలాటిప్రమేయమూ లేదనీ, ముస్లిములు ప్రేక్షకులుగాకూడా ఉండకూడదనీ కలకత్తా ముస్లింలీగు కార్యదర్శి ప్రకటనకావించాడు.

అహింసాజు విచారణ

1 వ పేజీ తరువాయి

ఈసాక్షి ఒకకాంపునుంచి యింకొక కాంపుకు పోవడమున్నూ బాంగ్‌కాకుకు పోవడమున్నూ తిరిగి రావడమున్నూ మొదలయిన విషయాలు చెప్పినాడు. "ఇదంతా నిరర్థక సాక్ష్యము" అని ధూలాభాయి దేశాయి కోర్టువారికి తెలియజెప్పినాడు. సాక్ష్యము చెప్పేస్తున్న సోషదువాన్ యింజనీరును కోర్టువారు సాక్షి చెప్పే ఉపోద్ఘాతము అంతా స్పష్టీకరించేటట్లుగా చేయమనినీ ఒకమారు కోరినారు.

బాంగకుకాంపులో తనను జపానువారు ఏ విధముగా పీడించిందినీ సాక్షి చెప్పడము మొదలుపెట్టేటప్పటికి డిఫెన్సువారు అభ్యంతర పెట్టినారు.

తనను ఆఫీసరుమాదిరిగా పాటించ లేదనిన్నీ తనను చెదలుపట్టిన గుడిసెలో ఉంచినారుఅనిన్నీ పరిఅన్నము, పప్పు, బన్నులి ఆకున్నూ పెట్టినారనిన్నీ చెప్పినాడు.

"గార్డులున్నూ సెంట్రీలున్నూ సిఖ్కులు, మేము వారికి సలాము చేయవలసి వచ్చింది."అని సాక్షి చెప్పి కాంపులో చాలామందిని కొట్టేవారు అనిన్నీ దెబ్బలు తిన్నవారిపేర్లు తనకు తెలియవనిన్నీ అయితే "చాలామంది" భారతీయులు అనిన్నీ చెప్పినాడు.

"కాంపులో రోజుకు 8 లగాయతూ 10 గంటలవరకున్నూ పని చేయవలసి వచ్చింది. పనిచేయలేక అలసిపోయి విశ్రాంతి తీసుకొంటూ ఉంటే కర్రలతో కొట్టేవారు."

"నాచేత మాత్రము పనిచేయించలేదు. నేను ఆస్పత్రికి పోయి మందు అడిగితే లేదు పొమ్మన్నారు."

యాభైఅరవై పర్యాయాలు ముద్దాయిలను చూచినాను. కాని సెహగాల్ మాత్రము మాట్లాడి ఆ. హిం. ఫౌజును గురించి చర్చించినప్పుడు పదిహేనుసార్లు నేనూ హాజరులో ఉన్నాను."

"బ్రిటిషుస్టాఫ్ ఆఫీసరు సాంటు అనే ఆయన సింగపూరులో జపానువారికి పటాలములను ఒప్పగించినప్పుడు భయిదీలలో నేనూ ఒకణ్ణి. జపానువారు మమ్ములను కెప్టెన్ మోహన్‌సింగును ఒప్పచెప్పినారు. ఆయన చెప్పు చేతలలో ఉండమన్నారు. ఆయనే మొదట ఆ. హిం. ఫౌజును ఏర్పాటు చేసినాడు. నన్ను తొయిలాండుకు తీసుకొనిపోయినారు.

ఆ. హిం. ఫౌజుకు రిక్రూట్ చేయడము మొదలుపెట్టినారు. ఆ రిక్రూట్‌మెంటు సభలలో సెహగాల్‌న్నూ పానవాజున్నూ పాల్గొన్నారు. ఆ.హిం.ఫౌజులో ఎందుకు చేరరాదని అందరినీ అడిగినారు."

ఇది ఛలూఘల్‌కరు చెప్పిన సాక్ష్యము సారాంశము.

ఈయన తరువాత ప్రాసిక్యూషన్ తరఫున సుబేదారు మేజరు బాబురామ్ సాక్ష్యము యిచ్చినాడు. ఈయనకు యింగ్లీషు రాదు. అందువల్ల హిందూస్థానీలోనుంచి ఈయన చెప్పినదంతా యింగ్లీషులోకిన్నీ ఖాదీలు తర్జుమాచేసి చెప్పినారు.

బాబురామ్ ఈవిధముగా చెప్పినాడు.

1942 వ సంవత్సరము ఫిబ్రవరి 15 వ తేదీన సింగపూరు జపానువారివశము అయిపోయింది.

ఇండియన్ పటాలాలు అన్నీ ఫిబ్రవరి 16 వ తేదీ సాయంత్రము సమావేశము కావలసిందని ఉత్తరువులు చేసినారు. మరునాడు అనగా 17 వ తేదీ మధ్యాహ్నము రెండుమూడు గంటలప్పుడు 15 వేలమంది యుద్ధఖయిదీలయినారు. పార్కులో ఒక సౌధములో మొదటి అంతస్తులో కొంతమంది ఆఫీసర్లు కూర్చున్నారు. ఆ ఆఫీసర్లలో బ్రిటిషు ఆఫీసర్ తప్ప సెంటుకలవలో హంటు ఒకడు. ఆయన తోపాటు కొంతమంది జపాను ఆఫీసర్లున్నూ ఇండియన్ ఆఫీసర్లున్నూ ఉన్నారు. హంటుమైక్రోఫోనులో మాట్లాడడము మొదలుపెట్టినాడు. సమావేశము అయినవారి అందరినీ నిలుచుండమన్నాడు. బ్రిటిషు ప్రతినిధిగా మమ్ములనందరినీ జపానువారికి ఒప్పగిస్తున్నట్టు హంటు ప్రకటించినాడు. మేము అందరమున్నూ అంతవరకూ బ్రిటిషువారి ఆజ్ఞలను శిరసావహించినట్లుగా ఇక మేము అందరమున్నూ జపానువారి ఆజ్ఞలను శిరసావహించవలసిందని సలహా ఇచ్చినాడు. అట్లా కాదు పోయేట్లయితే మమ్ములను వారు శిక్షిస్తారని చెప్పినాడు.

ఈ ఉపన్యాసము అయిన తరువాత మేజరుఘోషివారాకు కొన్ని కాయితాలను ఇచ్చినాడు. అప్పుడు మేజరు ఘోషివారా మైక్రోఫోను దగ్గరకువచ్చి జపాను భాషలో ఉపన్యాసాన్ని ఇంగ్లీషులోకిన్నీ తరువాత హిందూస్థానీలోకిన్నీ తర్జుమాచేసి చెప్పినారు.

ఘోషివారా ఏమి చెప్పినాడంటే—నేను జపానుప్రభుత్వ ప్రతినిధిగా మిమ్ముల నందరినీ స్వాధీనము చేసుకొన్నాను. మా గవర్నమెంటువారు మిమ్ములనందరినీ భయిదీలుగా ఉంచదలచుకోలేదు. మాకు సంబంధించినంత వరకున్నూ మీరు స్వతంత్రులు. మాదగ్గర ఆహారపదార్థాలు నిండుకొన్నవి. అందువల్ల మీరు కష్టము చేయవలెను. మిమ్ములనందరినీ కెప్టెన్ మోహన్ సింగ్‌కు ఒప్పగిస్తున్నాను. అతడు సుప్రీం కమాండరు. అతని ఉత్తరువులకు మీరందరున్నూ బద్ధులు.

ఈ మోహన్ సింగు ఆజాద్ హింద్ ఫౌజుకు మొట్ట మొదటి కమాండరు. ఈయనకున్నూ, జపానువారికిన్నీ తగాయిలా వచ్చింది. ఈయనను జపానువారు అరెస్టు చేసినారు. ఆ తరువాత అతడు ఏమయి పోయినాడో వాకు తెలియదు. ఇప్పుడు బ్రిటిషువారి హవాలాలో ఉన్నాడేమో. ఈ మోహన్ సింగ్ ఉపన్యాసములో చెప్పింది. ఏమిటంటే "బ్రిటిషువారు మిమ్ములను జపానువారికి ఒప్పగించినారు. జపానువారు మిమ్ములను ఖయిదీలుగా ఉంచదలచుకో లేదు. వారికి ఆహార పదార్థాలున్నూ తక్కువగా ఉన్నవి. మేము ఆజాద్ హింద్ ఫౌజును ఏర్పాటు చేయదలచినాము. ఇండియాను స్వతంత్ర దేశముగా చేయడానికి పోరాడుదాము. మీరందరున్నూ ఆ ఫౌజులో చేరదలచింది. చేరుతారా అని ప్రశ్నించినాము. అందరమూ చేరుదుము యెత్తినాము. సంతోషముతో తలగడ్డలు యెగరవేసినారు. ప్రమాణంచేసి జెల్లించినాము. కోలాహలము చేసినాము. అప్పుడు మోహన్ సింగ్ నిశ్శబ్దముగా ఉండవలసిందని ఉత్తరువు చేసినాడు. కోలాహలము చేసినందుకు సంతోషమే కాని చప్పుళ్లకు స్వరాజ్యము రాదు.

మలయా దేశములో ఇండియన్ దండు గట్టిగా పోరాడలేదని బ్రిటిష్ వారు అన్నారు. దండుకు యెటువంటి ఆయుధాలు యిచ్చినారో మీకు తెలుసును. ఎన్ని విమానాలు ఉన్నవో మీకు తెలుసును. ఉత్తరువులు లేకుండా ఎన్ని ప్రదేశాలు ఖాళీచేసి పోయిందీనీ మీకు తెలుసును అని చెప్పినాడు.

నా అంతట నేను ఆజాద్ హింద్ ఫౌజులో ఆ పరిస్థితుల లో చేరినాను. మోహన్ సింగు అరెస్టుతో ఆజాద్ ఫౌజు రద్దయిపోయింది. ఆతర్వాత రెండవమారు ఆజాద్ హింద్ ఫౌజును ఆరంభించినప్పుడు నేను చేరలేదు. జపాన్‌వారు తమ పనులకోసము ఫౌజును ఉపయోగిస్తారని నమ్మినందువల్ల చేరలేదు.

ఈవిధముగా బాబురామ్ చెప్పినాడు. బాబురాము సాక్ష్యముతో యీ రోజుకు కోర్టు చాలించినారు.

న్యూఢిల్లీ, నవంబర్ 22: ఈ రోజున డిఫెన్సువారు ఆజాద్ హింద్ ఫౌజు విచారణకు 5 రోజుల వారముగా ఏర్పాటు చేయవలసిందని కోరినారు. కాని కోర్టువారు శనివారము 10 గం.లగాయతు 1 గం వరకు ఉంటుందనిన్నీ



హైదరాబాదు: 158-బి, బ్రాడ్వే, జి.టి.మద్రాస్

మీ యొక్క బిడ్డలకు
ఉత్తమ ఆహారము
గ్రీన్ బిస్కట్లు



అమ్మగామునకు ఏజంట్లు కావలెను.
GREEN BISCUIT FACTORY,
222, Angappa Naick St.,
G. T. MADRAS.

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్తమైనవని దొరకు సంస్థ.
చరకాశ్రమం (రిజిస్టర్డు)
95, పట్నంబజారు :: గుంటూరు.
బ్రాంచీలు: నరసాపురం, రాజమండ్రి, విజ్జాలి.

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అవి వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

10 సిగరెట్లు 3 అ.

శ్రేష్ఠమైన రకము ఆకు, ఆధునికమైన యంత్రములు, పొగాకును కలుపుటలో నిపుణులైనవారి ప్రతిభ, పరిపక్వమైన ఆరోగ్యపద్ధతిలో తయారు, యివన్నీ కలిసి ప్యాసింగ్ షో సిగరెట్లు కాల్చువారికి ఆనందం సంతృప్తి కలిగించుటకు కారణభూతమగుచున్నవి.

PS/84

బెంగాల్ నాగపూర్ రైల్వే.

మీకూ మీతోడి ప్రయాణీకులకు యిబ్బంది కలుగకుండ వుండేటందుకుగాను తేలికగా ప్రయాణం చేయండి.

ఒక అద్భుత సృష్టి
మ్యాజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాల్లో జయం పొందుతారు. దుష్ట గ్రహముల బాధవుండదు. దీనివల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, న్యాయము, వుద్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడిచూచి దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడుము.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE.

రు 1000 లు బహుమతి
నిలచిన బహిష్టు

నిలిచిపోయిన బహిష్టును మెన్సో లైడ్ పిల్సు ఒక రోజులో క్రమపరచును. ఖరీదు రు 5/8/- పెంటనే పనిచేసే సులభముగా కల్మషమును యావత్తు పోగొట్టు మెన్సో లైడ్ స్పెషల్ రు 12/4/-

సంతానని గ్రహము

"రంపా" స్వాభావికంగా అయి పేంద్ర వరకు సంతానమును అవును. ఖరీదు రు 5/4/-లు. శాశ్వత నిగ్రహమునకు రు 10/4/-లు. 100% గుణము గ్యారంటీ. మెన్సో లైడ్ గాని రంపాగాని పని చేయదని నిరూపించువారికి రు 1.000 బహుమతి.

KAVIRAJ L. SINGHA, B. R. V. B.
(A.P.M.) Gawalmandi, LAHORE, Ja 2-30)

పంజాబులో ఎన్నికల సంరంభము

సర్ ఫిరోజ్, ఇఫ్తికరుద్దీన్ గారలకు ఆశాభంగము.

(స్వకీయవిలేఖరి)

లాహోరు, నవంబరు 22: ముస్లిమ్‌లీగు పార్టి నాయకత్వము వహించు ఉద్దేశ్యముతో సంజాబుకు తిరిగి వచ్చిన సర్ ఫిరోజ్ ఖానూనూన్ గారు రాష్ట్రీయశాసన సభకు అభ్యర్థిగా నిల్చి నియోజకవర్గము దొరకనివాడై పోయినాడు. సులభముగా విజయము చేకూరునను ఉద్దేశ్యముతో పశ్చిమపంజాబు భూస్వాముల నియోజకవర్గములో పోటీచేయ ఆతడు నిశ్చయించుకొనెను. కాని, ఆ స్థానమునకు పోటీ చేయకుండుటకు ముస్లిమ్‌లీగువారు నిశ్చయించిరి. హిందువులుగాని, మహమ్మదీయులుగాని ప్రబలముగానుండు సమష్టి నియోజకవర్గములలో పోటీచేయరాదను విధానము ననుసరించి వా రీనియోజకవర్గములో పోటీచేయకుండుటకు నిశ్చయించిరి. ఈ కారణముచేత సర్ ఫిరోజ్ ఖాన్ నూను ప్రస్తుత సమయమున నిలుచుటకు నియోజకవర్గము లేనివాడైనాడు. గ్రామ ప్రాంతములయందలి యేడేసి నియోజకవర్గములో ఆయన పోటీ చేయవలసివచ్చును. కాని ఆయన అచ్చట విజయముగాంచు అవకాశములు బహు స్వల్పముగా నున్నవి. ఈవిధముగానే ఇఫ్తికరుద్దీన్ గారికి గూడ ఆశాభంగము కలిగినది.

కాంగ్రెసును వదలిపెట్టి ముస్లిమ్‌లీగులో చేరినయెడల తన ఎన్నిక నిశ్చయమని తలచి ఆతడు కాంగ్రెసును వదలివైచెను. ముస్లిమ్‌లీగు అభ్యర్థికి సులభముగా విజయము కలుగు లాహోరు ముస్లిమ్ నియోజకవర్గమునకు లీగు ఎలెక్షను బోర్డువారు తన్ను నిలిపెదరని ఆయన ఆశించియుండెను. కాని ఆనియోజకవర్గమునకు లీగు ఎలెక్షను బోర్డువారు మరియొకని నిలిపిరి. ఈ కారణముచేత ఇఫ్తికరుద్దీన్ గారు గూడ గ్రామ సీమలయందలి యేదో ఒక నియోజకవర్గములో పోటీ చేయవలసి యుండును. అచ్చట ఆతనికి జయముకలుగుట సంశయాస్పదము.

రాష్ట్రీయ ఎసెంబ్లీయందలి 17 స్థానములకు పంజాబులీగువారు యింతవరకు అభ్యర్థులను నియోజించిరి. ఈ నామినేషన్లు లీగు వర్కర్లకు అమితమైన ఆశాభంగము కలిగించినట్లు వార్తలవల్ల తెలియుచున్నది. ఎన్నికలలో లీగువారు జయించుటకు యిది ప్రతిబంధకముగా నుండవచ్చును.

కేంద్ర ఎసెంబ్లీ ఎన్నికలలో అంబాలా డివిజను జనరల్ నియోజకవర్గమునకు కాంగ్రెసువారు ఠకూర్‌దాస్ భార్గవగారిని నిలిపిరి. ఈయనకు అఖండమగు విజయము చేకూరును. ఈ నియోజకవర్గములో హిందూమహాసభవారు భాయ్‌పరమానంద్ గారిని కాంగ్రెసుకు పోటీగానిలిపిరి. కాని ఫలితము విపరీతమై భాయ్ పరమానందుగారు అంతపట్టుదలగా నున్నట్లు కనిపించరు. హిందూ మహాసభవారి సిద్ధాంతము సరియైనదని నిరూపించుటకు మాత్రమే తాను అభ్యర్థిగా నిలుచుండెనని భాయ్ పరమానందుగారు చెప్పినట్లు తెలియుచున్నది.

ఒకసిక్కు స్థానము కాంగ్రెసు అభ్యర్థి శాంతసింగుగారికి లభించుట నిశ్చయము మరియొకసిక్కు స్థానము అకాలీదళ అభ్యర్థి సర్దార్ మంగళసింగుగారికి లభింపవచ్చును.

శ్రీ ఎన్. నారాయణమూర్తి ఎన్నిక

విశాఖ, గంజాంజిల్లా ఓటర్లకు శ్రీ బి. యన్. మూర్తిగారి విజ్ఞప్తి

మదరాసు, నవంబరు 23: శ్రీ బి. ఎన్ మూర్తిగారు యిట్లా ప్రకటిస్తున్నారు: సుప్రసిద్ధ దేశభక్తులైన శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారికి పోటీ ఉండటం దారుణం. కాంగ్రెస్ అభ్యర్థిపై పోటీగా నిలవడం మరీ దారుణం. ఓటర్లే దీనికి తగు సమాధానం యివ్వాలి. దేశ విముక్తికై పాటుపడే కాంగ్రెస్‌పై దేశసేవలో దక్షుడైన నారాయణులైన కాంగ్రెస్ అభ్యర్థులపై పోటికి నిలవడం జాతీయశక్తులు సహింపవని భావపరచే విధంగా ఎన్నిక ఫలితాలు ఉండాలి. జయము కాంగ్రెస్‌దే కాని యిటువంటి పోటీలో మామూలు జయంతో మనం తృప్తిపడలేము. మా ప్రతిపక్షులు కలవరం పడేలాగున అఖండ విజయం మనకు రావాలి. ఇది విశాఖ గంజాము జిల్లాల ఓటర్లకు నా విన్నపం.

కాఫీ హోటల్లో హత్యా ప్రయత్నం

మచిలీపట్నం, నవంబరు 20: ఈదెనం వున్న యం శ్రీ వేంకటేశ్వర కాఫీక్లబ్బులో జనం క్రిక్కిరిసిపోయారు. అక్కడ కాఫీ త్రాగుచూవున్న వెంకటసుబ్బయ్యశెట్టి అనే యువకుణ్ణి ఒకడు నరికివేయడానికి వచ్చాడు. కాఫీత్రాగుచూవున్న ఒకరిద్దరు వారించకపోతే ప్రమాదం జరిగేది. అయి

కాంగ్రెస్ సభ్యులను చేర్చుటకు గడువు

డిసెంబరు 15 తేదీవరకు పెంచిరి

లక్నో, నవంబరు 21: కాంగ్రెసు సభ్యులను చేర్చు గడువు పెంచవలసినదని చాలా రాష్ట్రీయకాంగ్రెకమిటీలు ప్రార్థించుటచేత కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అబుల్ కలమ్ అజాద్ గారు గడువును నవంబరు 30 తేదీనుండి డిసెంబరు 15 తేదీవరకు పెంచిరని తెలియుచున్నది. ఈనిర్ణయమును మౌలానాగారు కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి ఆచార్య కృపాలనీగారికి తెలియజేసిరనిగూడ తెలియుచున్నది.

సం॥రా॥ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగన్‌ప్రసాద్ రోవట్ గారు కాంగ్రెస్ మహాసభాధ్యక్షులను మీర్జాపూరు జిల్లా వింధ్యాచలములో దక్షించి రాష్ట్రములో కాంగ్రెసు కార్యకలాపములు, ఎన్నికల ప్రచారము యెట్లు జరుగుచున్నది మనవి చేసిరి. కాంగ్రెసుసభ్యులను చేర్చు గడువు పెంచవలెనని వారు రాష్ట్రపతిని ప్రార్థించిరి.

గడువుపెంచ రాష్ట్రపతి గావించిన నిర్ణయమువల్ల కాంగ్రెస్ సేవకులు అధికపక్షము 3 నుండి 4 లక్షలమంది సభ్యులను ఎక్కువగా చేర్చవీలగును, ఈ సంవత్సరము సం॥రా॥లవారు అధికపక్షము 10 నుండి 11 లక్షలవరకు సభ్యులను చేర్చెదరని రోవట్ గారు చెప్పిరి.

వింధ్యాచల శీతోష్ణస్థితి అననుకూలముగా నుండుటవల్ల మౌలానా అజాద్ గారి ఆరోగ్యము చాల అభివృద్ధియయ్యెనని రోవట్ గారు చెప్పిరి. (యు. ప్రె)

"దేశం కాంగ్రెసు అండ నుందని వెల్లడించండి"

ప్రకాశంగారి ప్రబోధం

చెన్నపురి, నవంబరు 23: "పటేల్, నెహ్రూలు హెచ్చరిస్తూన్న పోరాటం మన రాజ్యాంగ నిర్మాణసభా తీర్మానాలను బ్రిటను తృణీకరించిన సందర్భవచ్చేటప్పుడు, ముందు మీరంతా కాంగ్రెసు అభ్యర్థులకే ఓటిచ్చి దేశమంతా కాంగ్రెసు అండనే ఉన్నదని ఋజువుచెయ్యండి" అని శ్రీ ప్రకాశం పంతులుగారు శ్రీమతి అమ్ముస్వామినాథన్‌కు ఓటివ్వవలసిందనే వెయ్యిదీపాల ప్రచారసభలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ ప్రకాశంగారు ఇల్లా హెచ్చరించారు: గత ఎన్నికల అనంతరం జస్టిస్ పార్టీ నామరూపాలు లేకుండాపోయింది. కడపలో మిగిలినపార్టీ పార్టీగూడా గూడా రద్దయిపోయింది. ఇక పార్టీ అనిడిలేందే పార్టీతరపు అభ్యర్థి మాట ఏమిటి? ప్రత్యర్థి ఎవడైనా సరే ఓడించి తీరాలి.

శ్రీమతి అమ్ముస్వామినాథన్ ఆదితన్ గారు కాంగ్రెసు అభ్యర్థి బలపరచవలసిన అవసరాన్ని చెప్పారు.

కాంగ్రెసు అభ్యర్థి అమ్ముస్వామినాథన్‌కే వోటు యివ్వండి

గడ్డె రంగయ్యనాయుడుగారి ప్రకటన

మద్రాసు, నవంబరు 20: శ్రీ గడ్డె రంగయ్యనాయుడుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలో బడుటకై మద్రాసు నగరమునకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు నిర్ణయింపబడిరి. ఈమెకు పోటీగా జస్టిసు పార్టీవారు బొలసుబ్రహ్మణ్యం గారిని నియమించిరి.

యావత్తు బ్రిటిషు యిండియాలోను కాంగ్రెసు సభ్యులు 57 మంది అభ్యర్థులను నియమించారు. వారిలో 30 మంది పోటీ లేకుండానే ఎన్నికోబడిరి. మిగిలిన కాంగ్రెసు అభ్యర్థులుకూడా విజయము పొందుటట్లుగా పోటీలుండగూడా కాంగ్రెసు అభ్యర్థులకే ఓటిచ్చి దేశమంతా కాంగ్రెసు అండనే ఉన్నదని ఋజువుచెయ్యాలి. ప్రత్యర్థులు డిపాజిట్టుకూడా పోగొట్టుకోనేటట్లు చెయ్యాలి. నేను గత కొలదిసంవత్సరాలు మద్రాసునగర నియోజకవర్గమునకు ఢిల్లీ అసెంబ్లీ మెంబరుగా వ్యవహరించియుంటిని. ఇప్పుడు మనము కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకొనుటవల్ల ఇండియామంచి బ్రిటిషువారు వెడలిపోవలెనే కాంగ్రెసు సంకల్పము ప్రజాసంకల్పమేయని ఋజువుచేయగలము. అమ్ముస్వామినాథన్ గారు మంచి సమర్థులైన విద్యావివేకసంపన్నురాలు. ఆమె దేశమునకై చాలా సేవచేసినది.

నా కొనవలిపెట్టుచేత భుజాలపైన తీవ్రమైన గాయాలు తగిలినాయి. ముద్దాయి పరారి అయినాడు. కొట్టిగారు ఆస్పత్రిలో వున్నారు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు రంగారావు గారు దర్యాప్తు తీసుకున్నారు. (స్వ. వి.)

ఆజాద్ హింద్ ఫౌజ్ దినోత్సవము

నంద్యాలలో 144 సెక్షను

నంద్యాల, నవంబరు 22: ఆజాద్ హింద్ ఫౌజుపక్షమున ప్రచారము సాగించుటకు గాను నంద్యాల తాలూకాలోను, నంద్యాల పట్టణములోను ఒక మాసము వరకు ఊరేగింపులు, సభలు జరుపరాదని స్థానిక సబ్ మేజస్ట్రీటు 144 సెక్షను క్రింద ఉత్తరువులు జారీచేసి యున్నాడు. కోయిలకుంట్లలో గూడ యిట్టి ఉత్తరువులు జారీయైనవి. (స్వ. వి.)

గుంటూరు, నవంబరు 21: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులూ, ఆంధ్రక్రైస్తవ కళాశాల విద్యార్థులూ ఆ. హిం. ఫౌజు విచారణపై అసమ్మతి సూచకంగా ఈ రోజున క్లాసులకు హాజరు కాలేదు. హిందూ కళాశాల విద్యార్థులు నిన్న క్లాసులకు వెళ్లలేదు.

ఉరవకొండ

ఉరవకొండ గ్రామంలో 7 రోజుల దాకా ఆ. హిం. ఫౌజ్ విషయంలో ఉత్సవాలు, ఊరేగింపులు, సభలూ చేయరాదని 144 సె. కింద సబ్ డివిజనల్ మేజస్ట్రీటుగారిచే నోటీసులు ఈ 20 న జె. రామలింగయ్య, ఎస్. మునిరాజు, ఎస్. నారాయణప్ప, బి. బసప్ప, ఎం. సి. నరసింహులు, జి. రుద్రప్ప, జి. చౌడప్ప, కె. వెంకటేశ్వర్లు గారలు మున్నగువారికి అందజేయబడినవి.

పత్తికొండ

పత్తికొండ, నవంబరు 22: పత్తికొండ తాలూకాలో ఆ. హిం. ఫౌజ్ పాను ధూతి సభలుగాని, ఊరేగింపులుగాని జరపగూడదని స్టేషనరీ సబ్ మేజస్ట్రీటుగారి ఉత్తరువులు తాలూకా కాంగ్రెస్ కమిటీ సభ్యులైన చంద్రమౌళి, టి. లక్ష్మీనరసయ్య, హనూమూరు శ్రీరాములు, ఎం. రామసుబ్బయ్య, డి. రత్నయ్య, నాగిరెడ్డి గార్లకు జారీచేయబడినవి.

అనంతపురం

ఏ. ఎస్. ఏ. గౌరవార్థం సభలూ ఊరేగింపులూ జరపరాదన్న ఉత్తరువుకు అసమ్మతి సూచకంగా ఈ 21 న మ్యూనిసిపల్ హైస్కూలు విద్యార్థులు బడికి వెళ్లటం మానేశారు.

తిరుపతి

పట్టణ కాంగ్రెసు కార్యవర్గసభ ఈ 21 న శ్రీ ఇ. పుల్లయ్యగారి అధ్యక్షతన సమావేశమైనది. ఇండియన్ నేషనల్ ఆర్మీ విచారణపై అసమ్మతి తెలుపుకోటానికి వీలులేకుండా సర్కారు జారీచేసిన ఉత్తరువును ఉపసంహరించుకొంటూ, ఫౌజ్ సైనికులను ఏలాంటి విచారణ లేకుండా విడుదల చేయాలని సర్కారు వారిని కోరారు.

ఆదవాని

నవంబరు 22: 20 నుంచీ 15 రోజులు, ఆ. హిం. ఫౌజ్ విచారణపట్ల సభలూ ఊరేగింపులూ జరపరాదు అని ఆదవాని ఎస్. డి. ఎం. గారు 144 సె. కింద నోటీసులు కె. ఎల్. ఎన్. సోమయాజులు, కె. బలరామసింగ్, హోల్వకీలు, డాక్టరు లక్ష్మణ, టి. జి. తిమ్మయ్య, కె. వెంకటరెడ్డిగార్లకు జారీచేయబడినవి. గ్రామంలో దండోరా వేయబడింది.

పాట్నా విద్యార్థుల నిరసన

పాట్నా, నవంబరు 22: కలకత్తాలో కాల్పుల నిరసించటానికి 5 వేలమంది పాట్నా విద్యార్థులు కూడారు. విద్యార్థులతో జోక్యం నిష్ప్రయోజనమని చెలగాటమేనని హెచ్చరించారు. సభాస్థలికి ఊరేగింపుగా పోయి "పోలీస్ రాజ్ నాశనమవుగాక, ఆజాద్ ఫౌజ్ జిందాబాద్" అని కేకలు వేశారు. ముస్లిం విద్యార్థులుకూడా పాల్గొన్నారు.

కాన్పూరులో నవంబరు 9 దాకా వీధులలో ఎవరూ లాఠీలూ, కర్రలూ తీసుకపోరాదని జిల్లా మేజస్ట్రీటు ప్రకటించాడు.

లాహోరు మేజిస్ట్రేటు కోర్టులో "జైహింద్" నినాదం

లాహోరు, నవంబరు 21: భారత జాతీయసేవ దినోత్సవ సభలు ప్రభుత్వాల సంరక్షణమున అరెస్టుఅయి విచారణలో నుండే నలుగురు ఖైదీల కేసులు యీవాళ లాహోరునగర మేజిస్ట్రేటు కోర్టులో విచారణకు వచ్చినవి. ఆ ఖైదీల నాయకుడు శ్రీ పండా శాంతరాం అనే 65 యేండ్ల కాంగ్రెస్ నాయకునిపై ఇండియా రక్షణ నిబంధనలు 30 క్రింద మేజిస్ట్రేటు చార్జి మోపినట్లు చెప్పగనే అతడు "జైహింద్" నినాదముచేశాడు. వెంటనే ఇతర ఖైదీలుకూడా ఆ నినాదమును చేశారు. మేజిస్ట్రేటు ఆ నలుగురు ఖైదీలకు చెతికి సంకెళ్లు వేయమని పోలీసులకు ఉత్తరవు చేశాడు. విచారణలోనున్న ఖైదీలతో మాట్లాడెనను నేరమునకై సేతిరామ్ అనే బి. ఏ. విద్యార్థిని పోలీసువారు కోర్టు వరాండాలో అరెస్టుచేశారు. అ. ప్రె.

అందమైన పనిమంతురాలైనది



ప్లాంటర్స్ టీ

ప్లాంటర్స్‌వారి లోటస్ బ్రాండు డస్ట్ టీతో చాలా సంతోషపడుతున్నది - ఎందుకంటే, దానిలో అందరినీ సంతృప్తిపరచగల చక్కని రుచి వున్నది.

రెడ్ డైమండు బ్లెండ్ లీఫ్ టీకూడా అంత రుచిగానూ వుంటుంది:

ఈ రెండింటి ధరలు కూడా చౌక.



ది ప్లాంటర్స్ కంపెనీ లిమిటెడ్
కూనూరు, నీలగిరి. ద. ఇండియా

తామర-గజ్జి-యెగ్జిమా
బిన్నిరకముల చర్మవ్యాధులు నయమగుటకు జెరంసు కుట్టర్ వాడుడు. తెమిస్టులదగ్గ దొరకును.
స్టాకిస్టులు:
పురాణదాస్ రాంలోక్‌దాస్ అండ్ సన్సు.
సికింద్రాబాద్ (దక్కన్)

గుండ్లకమ్మ అంటుకొని మరణకాదు.

GERMSKUTTER



సంతానాన్ని కనకుండా 100 ఎలుకలు ఒక సంవత్సరంలో 27 మణుగుల ధాన్యాన్ని తింటాయి. కాని, ఎలుకలు త్వరత్వరగా పిల్లల్ని పెట్టుతాయి—ఒక ఆడఎలక, ఒక మగఎలక సంవత్సరములో తమ వంశాన్ని 800 ఎలకల వరకు వృద్ధిచెయ్యగలవు. పుడుగులోపాటు, తేమతోపాటు, ముఖ్యంగా ఎలకలే మన ధాన్యాన్ని నాశనం చేసేవి.

ఎంత తింటున్నాయో!
ప్రతి సంవత్సరమీ ధాన్యంలో 10,00,000 టన్నులను తమ పొట్ట బెట్టుకుంటున్నవి

ఎలకలవల్ల, పురుగులవల్ల, తేమవల్ల ధాన్యం నిల్వలకు నష్టం కలగకపోతే, రోజు వొకటికి ఒక మనిషికి ఒకసౌనుధాన్యంచొప్పున 180లక్షల మందికి ఒక సంవత్సరం తిండిపెట్టవచ్చు. ఈ నష్టవడే ధాన్యంలో చాలాభాగాన్ని శాస్త్రీయపద్ధతులపై నిల్వచెయ్యడంద్వారా కాపాడవచ్చు. ఎలకల బాధనుంచి, పురుగుల బాధనుంచి ధాన్యాన్ని కాపాడి, ఆ ధాన్యం పాడైపోకుండా చేసుకోడానికి సూక్ష్మమైన మార్గాలు ఇవిగో :-

చెట్టువలబడవి
నిల్వచెయ్యడానికి ముందు ధాన్యాదులను శుభ్రపరచి, ఎండబెట్టుము.

శుభ్రంగావున్న గొదాములో మాత్రమే ధాన్యాన్ని నిల్వచేయుము. మొదట నేలను, గోడలనులపికి, వెల్లవేయుము. ధాన్యాన్ని నిల్వచెయ్యడానికి ముందు వీటిలన్నింటినీ కప్పివేయుము.

నీరు చొరడానికి సందులేని గొదాములలో మాత్రమే ధాన్యాన్ని నిల్వవుంచుము. కన్నాలను సిమెంటుతోనూ, గాజుముక్కలతోనూ కప్పివేయుము. నీటిగొట్టాలను అల్లికతీగలో కప్పుము. తలుపులు సరిగా పడునట్లు చూడుము.

సూర్యమైనప్పుడు ధాన్యాన్ని ఏకంగా నిల్వవుంచుము. సంచులలో వుంచినట్లయితే, సంచులు శుభ్రంగా, నేలకు అంటకుండా, గోడలకు తగలకుండా వుండునట్లు చూడుము.

మధ్యమధ్య ధాన్యాన్ని తడిపివేయుము. ధాన్యానికి గాలి, వెలుతురు తగలడానికి ఎండల రోజులలో కిటికీలు తెరిచివుంచుము.

చెమ్మకూడవి
చెరు గొదాములలోగాని, సంచులలోగాని, పురుగుపట్టిన ధాన్యానికి సమీపంలోగాని మంచి ధాన్యాన్ని వుంచకుము. తడిగావున్నప్పుడు ధాన్యాన్ని నిల్వచేయకుము. గొదాములలో నీరుగాని, తుక్కుగాని, పాన సంచులుగాని, కుళ్ళుపోయిగాని వుంటారు. ఇవి గొదాముల సమీపంలో కూడా వుండరాదు. గొదాముల సమీపంలో ధాన్యాన్ని తాగు చెయ్యకుము. ఎండలుగావున్న రోజులలో కాయిన వెంటనే ఎక్కువగానూ, గాలి లేనివున్న రోజులలో మూడు వెంటనే ఎక్కువగానూ ధాన్యాన్ని సంచులలోవుంచకుము.

అడుగుబడుల కైల్వే ప్లాట్‌ఫారములపై ధాన్యం వుంచకుము.

ఆహారమును జాగ్రత్తచేయుము
- భారత దేశానికి సేవచేయుము.

ఫుడ్ రిపార్టుమెంటు, ఇండియా గవర్నమెంటు, న్యూ ఢిల్లీ, వారి ప్రకటన.



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండ చక్కని ఫోటోలను తీసుకొనే టట్లు యీ కెమెరా అచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యీ సదుపాయం ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును.

కాప్సుల్ కెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4

ఫోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)



బిడ్డలు ముఖ్యంగా జలుబు, దానివల్ల దేన్నుంచి దగ్గు, కొంతు గాచుకొనుట, ముక్కులు బిగియుట మొదలగు అవస్థలకు శీఘ్రంగా లోనగుదురు. జలుబు చిహ్నం కనబడటంలోనే, టుసనాల్ వాడుము అది సురక్షాయకరమైన అమోఘమగు వస్తువు. దాని రుచి గూడా బిడ్డలకు యిష్టంగావుండును.

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

యౌవనశక్తి, ధాతుపుష్టి నిలబెట్టుటకు
25 సం॥ల నుండి అఖండ విద్యాతిగాంచిన
డాక్టర్ ఎం. వి. శ్రీ రామాచార్లుగారి
సిద్ధకల్ప మకరధ్వజ **S.K.M.** ప్రార్థిపు దేశములలో దీనికు లండు కీర్తిబడు వంటిది.
మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసి, లిమిటెడ్.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు: శ్రీ హనుమాన్ ట్రేడింగ్ కంపెనీ.
పో. బా. 151—292. డౌనస్టనేడ్, ఇ. టి. మదరాసు.

కృతజ్ఞులైన ప్రజల అభినందనాలు



సైనికుడు యుద్ధరంగంలో గాయపడిగాని, జ్వరపడిగాని ఆస్పత్రికి వచ్చినప్పుడు అతనికి కావలసినవి కేవలం మందులు, వైద్యసహాయము మాత్రమే కాదు. ప్రజలు తనను విస్మరించలేదని అతనికి తెలియడం అవసరం. యుద్ధరంగంలో తను చూపే ధైర్యసాహసాలను ప్రజలు నిర్లక్ష్యంగా చూడడం లేదని అతనికి తెలియడం అవసరం. యుద్ధము మిత్రరాజ్యాలకు దిగ్విజయముగా సమాప్తమైనప్పటికీ, మన సైనికులలో అనేకవేలమంది ఇంకనూ ఆస్పత్రులలో వుండి గాయములను చూసుకొంటూవుంటారు. వ్యాధులను పోగొట్టుకొంటూ వుంటారు. సైనికునికి పుస్తకాలు, తినుబండారాలు, సిగరెట్లు మొదలైన 400 రకములను సమకూర్చి చేస్తూ, కడు స్థోరులకు వచ్చిన వీటితో ఇండియన్ రెడ్‌క్రాస్, సెయింట్ జాన్ సంఘంవారు ఇంకను ఈ సైనికులకు సపర్యచేస్తూనే వుంటారు.

ప్రపంచచరిత్రలో అత్యుత్తమ మానవకారుణ్య సంఘమైనట్టిది ఈనాడు ఇండియాలో వందలకొలది ఆస్పత్రులలో మీచందాలతో చేస్తున్న పనులు ఇవే.

మీరు విరాళముగా యిచ్చు రూపాయలు జాగ్రత్తగా వాడబడుతున్నాయి. 'వాటిఫలితమును జబ్బుపడిగాని, గాయపడిగాని వున్న వీరులే అనుభవిస్తున్నారు. వారిపక్ష మీ కృతజ్ఞతా సానుభూతులకు ఈ విరాళ రూపకమగు దానమే తార్కాణము; ఇదే మీసందేశము. రెడ్‌క్రాస్ అండ్ సెయింట్ జాన్ అనేది ఒక స్వచ్ఛంద సంస్థ. తనవిధిని నిర్వర్తించడానికి అది చాలావరకు ప్రజలవద్దనుంచి వచ్చు ధనముపై ఆధారపడివుంటుంది. ఆ సంస్థ చేస్తున్న అద్భుత కార్యములకు చాలాధనం అవసరము.

ఇది మీ ఉదార సహాయము పొంద నర్హతగల మహాత్కార్యము—మనం ఎంత ఎక్కువయిస్తే, మనసైనికులకు అంత తక్కువ ఋణపడివుంటాము.

ఇండియన్ రెడ్‌క్రాస్ సంఘంద్వారా

జ్వరపడిన, గాయపడిన మన సైనికులకై ధారాళముగా విరాళాలు యివ్వండి

AAA 31216

ఆటంబాంబు నిర్మాణ విధానము
అపుడే వెల్లడిచేయకూడదు
ప్రధాని అట్లీ ప్రకటన

లండను, నవంబరు 22: నేడు కామన్స్ సభలో విదేశ వ్యవహారములమీద చర్చ ప్రారంభించుచూ, వాషింగటన్ లో ఆటంబాంబునుగురించి జరిగిన సమాలోచనలు తన సూచనమీదనే జరిగినవని బ్రిటిషు ప్రధాని అట్లీ తెలియబరచెను. బ్రిటను, అమెరికాల మధ్య ఏర్పడిన పరస్పర విశ్వాసమువల్ల ఆ రెండుదేశముల మధ్య యుద్ధము అసంభవమను నమ్మకము ఏర్పడినట్లే, అన్నిదేశముల మధ్య అదే విధమైన విశ్వాసము నుండవలెననిరి. ఆ విధమైన విశ్వాసము ఏర్పడితే తదనుగుణమైన రక్షణలు వచ్చేవరకు ఆటంబాంబు నిర్మాణ విధానము ప్రపంచమునకు వెల్లడిచేయ వీలులేదనిరి. ఇంతవరకు దాని విషయమై లభించిన పరిజ్ఞానము తెలుపుటకే నాలుగు కాలము పట్టునని, దాని నిప్పుడు ప్రత్యేకంగా ఒక దేశమును ఏరి చెప్పడమువల్ల ప్రయోజనము లేదనిరి.

పూర్వ విదేశాంగమంత్రి ఆంథోని ఈడెనుగారు మాట్లాడుచు, ఆటం శక్తి కనుగొనుటవల్ల వచ్చిన పరిస్థితిని, సెక్యూరిటీ కౌన్సిల్‌లో విధానమును పురస్కరించుకొని, సంయుక్త రాజ్య పథకమును పునః పరిశీలన చేయవలసి యున్నదనిరి. ఈ మధ్య ఒకవైపున రష్యాకు, రెండవ వైపున బ్రిటను అమెరికాలకు ఒకరికి ఒకరికి అనుమానములు హెచ్చినవని, తానలా అనుటవల్ల అపార్థము చేసికొనవద్దనీ, ఈ మూడు దేశముల మధ్య సహకార భావమున్నగాని ప్రపంచశాంతి ఏర్పడదని నమ్మకము కలవాడనని చెప్పిరి. ప్రపంచ వ్యవహారము లన్నిటిలోనూ, రష్యా మనతో సరిసమానహోదాలో పాల్గొనవలసి యున్నది. తమ భద్రతను గురించి, తమ ఇరుగుపొరుగు దేశములతో మిత్రభావముతో మెలగవలెనను తమ ఆకాంక్షను గురించి రష్యన్లు అనేకసారులు నాతోనూ, చర్చిల్ గారితోను చెప్పియున్నారు. దానిని మేమెప్పుడు కాదనలేదు. రష్యా ఏర్పాటులు బ్రిటనుకు వ్యతిరేక ఉద్దేశముతో చేసినవి కావని బ్రిటనుకు తెలుసు. అదేవిధంగా తన ఏర్పాటులు రష్యాపై వ్యతిరేకమైనవి కావని బ్రిటను రష్యాకు చెప్పవచ్చును. నాజీతత్వము పూర్తిగా పోయినదని రష్యనులకు నమ్మకము లేదనీ, తిరిగి యూరపులో జర్మన్ ఆధిపత్యము రాకుండా ఉండే ఉద్దేశముతో తమ ఏర్పాట్లు చక్కపెట్టుచున్నారని రష్యన్లు భావమని ఈడెన్ గారు చెప్పిరి. వాషింగ్‌టన్ ప్రకటన బహిరంగము కాకమునుపే అది రష్యాకు తెలుపబడినదని అట్లీగారు తెలిపిన మీదట ఈడెన్ గారిట్లనిరి. "వెంటనే సంయుక్తరాష్ట్ర సమావేశము జరిపి, ఒక సంఘము నేర్పాటు చేయవలెనని దాని అధ్యక్షునితో చెప్పవలెను. విజ్ఞానంలో ఆటంబాంబుగల ఎంత ముందుకు పోయినామో రాజకీయాల్లో కూడా అంతముందుకు పోతేనే తప్పమనం పటాపంచలు కాబోతున్నాము. ఎక్కడదాచినా జాతీయ తత్వము నాటికి ఎప్పుడవుతున్నది. జాతీయ రాజ్యాధికారాన్ని గురించిన అభిప్రాయాలు మారిన గాని గత్యంతరము లేదు. జాతీయతలో ఉన్న విషపు కొండెమును తీసివేయవలసి యున్నది. అదే సంయుక్త రాజ్యముల ప్రధాన విధి. అట్లీగారు పస్యోందయూ ఎన్ని రక్షణల నేర్పరచినప్పటికీ, యుద్ధాస్త్రశక్తితో ఉన్న దేశమును, ఆటంబాంబు నిర్మాణముండి మరల్పలేవనిరి. అన్ని దేశములు యుద్ధమును దానిని ఒక విధానముగ విస్మరించినచే తప్ప, అంతర్జాతీయ సంస్థ జయప్రదముగా పనిచేయదనీ, దేశముల మధ్య దానికి తనుమైన పరస్పర విశ్వాసముండవలెననిరి. ఆవిధమైన పరస్పరవిశ్వాసము బ్రిటను, అమెరికా, అధినివేశముల మధ్యనున్నదనీ, వారి మధ్య యుద్ధము రచ్చునననది అసాధ్యమనిరి. వాషింగ్‌టన్ ప్రకటన అట్టి విశ్వాసమును అందరి మధ్య పెంపొందించుటకే ఉద్దేశింపబడినదనిరి.

భారతదేశంపైపెడిక్‌లారెన్స్ ప్రకటన

లండను నవంబరు 22: "భారత కార్యదర్శిత్వరలో భారతదేశాన్నగూర్చి ఒక ప్రకటన చేస్తాడు. ఆనాడే ఈసభలో అట్లాంటి ప్రకటనే ఇంకొకటి జరుగుతుంది" అని అండర్ సెక్రటరి హెండర్సన్ గారు కామన్సుసభలో కన్సర్వేటివ్ సభ్యుడు సర్ రాల్ఫ్ గ్లిన్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అట్లీ ఇంగ్లాండుచేరెను

లండను, నవంబరు 20: నేడు మధ్యాహ్నం 3 గంటలకు బ్రిటిషు ప్రధానియైన అట్లీ లండను నగర సమీపంలోని టాంగెమి విమానాశ్రయంలో దిగెను. అమెరికా సం॥రాల్ లోను కెనడాలోను పర్యటనం ముగించుకొనివచ్చారు.

డా॥ పట్టాభిగారి 65 వ జన్మదినోత్సవం
బందరులో ఏర్పాట్లు

బందరు, నవంబరు 22: ఈనెల 26 వ తేదీని డా॥ పట్టాభి సీతారామయ్యగారి 65 జన్మదినోత్సవం జరపటానికి తూర్పు కృష్ణా కాంగ్రెసు యాజమాన్యమున ఒక ఆహ్వానసంఘం స్థాపింపబడెను. శ్రీ కే. వి. మల్లికార్జునరావుగారు కమిటీ అధ్యక్షుడుగా నున్నారు. పౌరప్రముఖులందరికీ యీ విషయం తెలియజేయడమైనది. ఈ జన్మదినోత్సవ సందర్భమున నూలు వడకడం పారిశ్రామిక ప్రదర్శనం మున్నగు ఏర్పాట్లు గావింపబడుచున్నవి. దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు అధ్యక్షత వహిస్తారు. (స్వ. వి.)

బలియా జిల్లాలో ఆగస్టు సంఘటనలు
ప్రభుత్వముపై మాజిస్ట్రేటు వ్యాజ్యము

అలహాబాదు, నవంబరు 21: 1942 ఆగస్టు విప్లవదినాలలో, బలియాజిల్లా 14 రోజులపాటు "స్వతంత్రము" కావింపబడినది; అప్పటికి ఆ జిల్లా మాజిస్ట్రేటుగా పనిచేసిన డే. నిగామ్‌గారిని గూర్చి ప్రభుత్వమువారు దర్యాప్తుచేసి, అనంతరము వారిని ఉద్యోగంనుంచి తొలగించారు. తను ఉద్యోగము ఊడబెరికినందుకుగాను నిగామ్ గారిప్పుడు ప్రభుత్వంమీద సివిల్ వ్యాజ్యం వేస్తున్నారని విశ్వసనీయంగా తెలియవచ్చింది. నిగామ్‌గారి సందర్భంలో సర్ తేజ్ బహదూర్ సకలుసుకున్నారనీ, ఈ కేసులో సర్రూగారే వకాలతు పుచ్చుకోవచ్చునని కూడా తెలియవచ్చింది.

మంచూరియాగూర్చి రాయబారాలు

చుంకింగ్, నవంబర్ 21: రాయిటర్ ప్రత్యేక విలేఖరి డూన్ కాంప్‌బెల్ ఈ వార్త పంపాడు:

చుంకింగ్, మాస్కో, వాషింగ్టన్ ఈ మూడు ప్రపంచ రాజధానులలోనూ మంచూరియా విషయమై రాయబారాలు జరుగుతున్నవని నేటి "కరెంట్ ఎఫైర్స్" ప్రకటించింది.

(జనరల్ చాంగ్‌కైషేక్ ప్రతినిధి) విదేశాంగమంత్రి వాంగ్‌షీ, రష్యా రాయబారియైన ఎపోలోన్ పెట్రోవ్‌ను తోడుకలుసుకొని చుంకింగ్‌లో సంభాషణలు జరుపుతున్నాడు. వాషింగ్టన్‌లో చైనా రాయబారిగా వున్న టైలీ మింగ్ అమెరికా కార్యదర్శియైన జేమ్స్ బైరన్‌తోనూ, రష్యా రాయబారితోనూ సంప్రదిస్తున్నాడు; మాస్కోలో చైనా రాయబారియైన వ్యూషింగ్ చాంగ్ మాలటోవ్‌ను కలుసుకుంటున్నాడు.

విదేశాంగ ఉపమంత్రియైన డా॥ లియూకై నేడిలా అన్నాడు "రష్యా ఆక్రమణలో ఉన్న ప్రదేశాలను చైనా ప్రభుత్వసేనల కైవసం చెయ్యడం విషయమై చుంకింగ్ మాస్కోలమధ్య రాయబారాలు ఇంకా సాగుతూనే ఉన్నవి." ఇండోచైనా విషయమై డా॥ లియూ ఇలా అన్నాడు: "ఇండోచైనాలో దాదాపు 50 వేలనుంచి 60 వేల దాకాఉన్న ప్రభుత్వవైరికుల ఉపసంహారం విషయమున్నూ అక్కడి ఫ్రెంచివారులతో దాని విషయమున్నూ ఫ్రెంచి ప్రభుత్వంతో రాయబారాలు జరుపుతూనే ఉన్నాము."

డా॥ లియూ ఇంకా ఇలా అన్నాడు: "సయాంకు రాజకీయ ప్రాతినిధ్య మివ్వడం విషయమై ఇంకా తుది పరిష్కారమేదీ జరగలేదు. వెలుపలి మంగోలియా స్వాతంత్ర్యాన్ని చైనా వ్యవహారరీత్యా ఇంకా గుర్తించలేదు.

బర్మాబియ్యం దిగుమతి

ఢిల్లీ, నవంబరు 20: బర్మాగవర్నమెంటు తరఫున బర్మాకంచి ధాంప్సుగారు ఢిల్లీకి వచ్చిరి. బర్మా బియ్యమును ఇండియాకు రవాణాచేయుట విషయమై జరగవలసిన ఏర్పాటులను గూర్చి ఢిల్లీ ప్రభుత్వంతో కలిసి ఆలోచిస్తున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 23.

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెడినోవస్సు డిలా అపీసువెం 75-0-0 75-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్చుటాక్సుతో సహా) రు. 183-0-0 పెంకాయనూనె 38 పౌనుగంటదబ్బా 1-కి కొబ్బరి కాయలు (ఏలేశ్వరరకం) 1100-కి 130-0-0 150-0-0, రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లర్ సర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంటి 195-0-0 రక్కెర: కాన్పూరు 50-14-10. 51-9-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (ఏలరరరే) 56 8 0 పెట్టా బంగారు తులం 82 8-0. నీవువెండి తులము 100-కి (రెడి) 134 12 0 కిలం వెండి 1-కి 1 6 0

ఒరిస్సా-మద్రాసు సరిహద్దు తగాదా
సర్ బి. ఎన్. రావు నివేదిక సమర్పించెను

న్యూఢిల్లీ, నవంబరు 21: ఒరిస్సా-మదరాసు విషయమై సర్ బి. ఎన్. రావుగారు గవర్నరు జనరలుకు నివేదిక సమర్పించిరి. ఈ నివేదిక యిప్పుడు విచారణలో వున్నది.

'హరిజన్' పత్రిక పునఃప్రచురణము

బొంబాయి, నవంబరు 20: గాంధిమహాత్ముని వారపత్రిక 'హరిజను', దాని హిందీ, సంస్కృతీ భాషాంతరీకరణములు ఒకమాసము లోపుగా ప్రచురింపబడు అవకాశము కలదని నమ్మకముగా తెలియుచున్నది. ఆహమ్మదాబాదు నందలి 'నవజీవన్' ముద్రణాలయాధిపతి శ్రీ జీవాజీ దేశాయిగారు ఈ సందర్భమున నేడు మహాత్ముని కలిసికొని మాటలాడిరి. యు. ప్రె.

గంజాం విశాఖ నియోజక వర్గం

చెన్నపురి, నవంబరు 22: గంజాం-విశాఖ నియోజకవర్గానికి శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారిని నియమించిన సందర్భంలో సర్దార్ పటేల్ గారు తమ ప్రకటనలో వెల్లడించిన అభిప్రాయానుసారంగానే ప్రకాశంగారికి జాబువ్రాశారనీ ప్రకాశంగారు బెజవాడ ఆంధ్ర పత్రిక విలేఖరికి చెప్పిన విషయానుసారంగానే ఇవాళ సమాధానం వ్రాశారనీ తెలుస్తోంది. శ్రీ ప్రకాశంగారు 26 వ తేదీ మొదలు 3 వ తేదా కాకా విశాఖపట్నాలలో పర్యటిస్తారు.

మదరాసు ముస్లిం నియోజకవర్గం

మదరాసు నగరం ముస్లిము రాష్ట్ర శాసనసభ నియోజకవర్గం ఓటరులజాబితా సవరణ తేదీలు యీమధ్యనే మార్చబడిన విషయం ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు. క్రిమినరీ జాబితా ప్రకటన డిశంబరు 14; ఆక్షేపణలు తెలుపుట డిశం 27, వాటి ప్రకటన జిశం 31; సవరణ అధికారుల తనిఖీ 7 జనవరి. తనలు జాబితా ప్రకటన 28 జనవరి.

బండిపట్టాలు ఇసుకులు
సప్లయి చెయ్యాలి

అనకాపల్లి తాలూకా నాసులాపల్లిలో ఈ 18 వ పెంటకోటు పంకటరమణగారి అధ్యక్షతను సభజరిగింది. చెరుకు టన్నుకు రూ 30 లు ధర ఇవ్వాలి, బండిపట్టాలు యిసుకులు రైతులకు సప్లయిచెయ్యాలి, అని తీర్మానించారు.

శావిలేము

చిత్తూరు మ్యునిసిపాలిటీకి

ఒక డ్రాఫ్సుమన్ II గ్రేడు, ఒక కన్‌సల్టింగ్ సర్వేయరు లేదా డ్రాఫ్సుమన్ I గ్రేడు, నెలకు రు 40-4/2-60 మరియు రు 60-7/2-90 స్కేలుమీద కావలెను. అర్హులు కలవారే జి 11-12-45 లోగా దరఖాస్తులు పంపుకొనవలెను.

కమీషనరు.

మీరేల వడుము దనముగా నుండగూడదు!

మీరు మామూలుగా యున్న దానికన్న మంచి పడుచుదనములో వలె కాన్పింప గల్గుదురు. మీరు ప్రతిరాత్రి రెండు బైలీబీన్సను సేవించవలెనను దివ్యమైన సూత్రమును అనుసరించినచో ఆరోగ్యమయిన, అందమయిన, శరీరము చేకూరును. మరియు చురుకుదనమును, సుఖమును చేకూర్చును.

బైలీబీన్సు క్రొత్త ఆరోగ్యమును బలమును చేకూర్చి లావును త్గ్గించును. అందుచే మీరు యౌవనముగా నుండి, బలము గలిగియుండవలెననిన నిద్రపోవుటకు ముందు బైలీబీన్సు పుచ్చుకొనుట జ్ఞాపక ముంచుకొనుడు.

ప్రతికనము 1,000,000 రు ఖర్చుతో బైలీబీన్సు అమ్మబడుచున్నవి. మంచుల వర్తకు లందరు బైలీబీన్సు అమ్ముదురు. కొత్త స్టాకులు వచ్చినవి

లోకల్ ఏజంట్లు:-దాదా & కో, కె. టి. మద్రాసు.

బైలీబీన్సు పనిచేయు విధము: —

బైలీబీన్సు వనస్పతిసంబంధమైన తయారు చేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి ప్రేగులను బట్టి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇదే గాక శరీరమునకు ఆరోగ్యమును అందమును కలుగజేయును.

BILE BEANS

బైలీబీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును

ఒక వ్యాపారము చేయు భాగ్యము కలిగిన అనేకమంది మనుష్యులు ఇట్లు చెప్పవలసిన వారైరి:—



మూలధనము లేక పోవుటవలన, అనుభవము, సామర్థ్యము వృద్ధాయగును నమర్థుడగు ఒక మనిషి దనాభావమువలన పనివారిమీద యజమానిగా ఉండుటకు బదులు తాను ఒక పనిమనిషిగా ఉండవలసినవాడగుచున్నాడు. ఇట్టి సంఘటన ఏ మనిషికైనను సంభవించగల గొప్ప అపాయము. అయినను తెలివిగలట్టియు తన భావి జీవితమునకు డబ్బును కూడబెట్టుకొనునట్టియు మనిషికి అట్టి ఇక్కట్టు సామాన్యముగా రాదు. అయనకు తగిన ఉపాయములున్నవి. తన సామర్థ్యమును అనుభవమును తగిన విధముగా ఉపయోగించుకొనును.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో

★ ప్రతి రూ. 10లు 12 సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.

★ నూటికి 4¼ వంతుల చొప్పున సాధారణ వడ్డీ లభించును. దీనిమీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.

★ రెండు సంవత్సరములైన తరువాత చేరిన వడ్డీతో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు).

కొద్ది మొత్తములనుదాచుకొనగలిగేవారు రూ. 5 లకు ఒక సర్టిఫికెట్టును కొనవచ్చును. లేక ఒక్కొక్కటి అ. 4. అ. 8. రూ. 1 వంతున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్లును, స్టాంపులును గవర్నమెంటువారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏ ఏజెంటువద్దనైన లేక సేవింగ్సు బ్యాంకులలోను, పోస్టాఫీసులలోనుదొరకును.

ఇప్పటినుండి పంద్రెండు సంవత్సరముల తర్వాత మీరును ఇట్టి సంతోషకరమైన స్థితిలోనుండ కోరెదరా? మీరు దాచుకొనదలచు పైకమును నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో దాచుకొనుటకు నేడే మీరు నిశ్చయించుకొనిన యెడల మీకు మీ ద్రవ్యము భద్రముగా నుండుటయేగాక చక్కని వడ్డీకూడ రాగలదు. మీరు తెలివితేటలతో ప్రవర్తించి మీ భావిజీవితమును భద్రపరచుకొనుడు.

AAA 129

Edited & Printed Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.